కరవుపై 12న మంత్రులతో

## రేవంత్‌రెడ్డి సమీక్ష



2లో


# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 సంచిక:45 ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు ఆదివారం , అక్టోబర్,11, 2026 పేజీలు:12 వెల:10రూ/-




మిగతాది 2లో

# “ఓట్ల దొంగతనం”పై రాష్ట్రపతికి ఫిర్యాదు చేసిన విపక్షాలు

**ఆరోపణలకు ఆధారాలు సమర్పించాలని రాష్ట్రపతి కోరినట్లు వెల్లడించిన రాహుల్**

- ప్రధాని, హోంమంత్రి, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారని ఆరోపణ
- సీఈసీ రాజీనామా చేయాలని, బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరపాలని డిమాండ్ సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిన విపక్ష కూటమి

## ఢిల్లీ నిరసనలపై కేంద్రం ఆంక్షలు..

- సుప్రీంకోర్టు కీలక నిర్ణయం
- ఆదివారం ప్రత్యేకంగా సుప్రీంకోర్టు విచారణ
- మెట్రో మూసివేతపై కోర్టు ధిక్కరణ పిటిషన్
- ముగ్గురు ఉన్నతాధికారులపై చర్యలకు డిమాండ్

మిగతాది 2లో

- నిరసనకారుల నిర్బంధంపైనా మరో పిటిషన్
- ప్రజా రవాణా పూర్తిగా నిలిపివేయొద్దన్న కోర్టు



మిగతాది 2లో

## రోడ్ టెండర్లలో వేల కోట్ల కుంభకోణం..

## బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు



- గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల ఆదాయం 21 శాతానికి పైగా పెరిగిందన్న పొంగులేటి
- ఇదే రేవంత్ రెడ్డి సమర్థ పాలనకు నిదర్శనమని వ్యాఖ్య

మిగతాది 2లో

- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోని భూ అక్రమాలను వెలికితీస్తున్నామని వెల్లడి

**హైదరాబాద్,జననాడి:** తెలంగాణలో భూముల విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థ పాలనపై విశ్వాసం

## జగన్ అక్రమాస్తుల కేసులపై హైకోర్టులో ఈడీ పిటిషన్



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** జగన్ అక్రమాస్తుల కేసులపై తెలంగాణ హైకోర్టులో ఈడీ పిటిషన్ దాఖలు చేసింది. రోజువారీ విచారణ జరిపి వేగంగా తేల్చాలని పిటిషన్‌లో పేర్కొంది. జగన్ సహా నిందితులందరినీ వ్యక్తిగతంగా హాజరయ్యేలా ఆదేశించాలని కోరింది. సీబీఐ కోర్టులో 9 ఈడీ ఛార్జిషీట్లు పదేళ్లుగా పెండింగ్ ఉన్నాయని పిటిషన్‌లో పేర్కొంది. సీబీఐ కోర్టులో డిశ్చార్జి పిటిషన్లు తేలకపోవడంతో విచారణ ముందుకు వెళ్లడం లేదని తెలిపింది. ఆర్థిక నేరాలను దేశ ఆర్థిక ఆరోగ్యానికే ముప్పుగా పరిగణించాలని కోర్టుకు విజ్ఞప్తి చేసింది. జగన్ కేసులు త్వరగా తేల్చాలని గతంలోనూ ఈడీ పిటిషన్ దాఖలు చేసినట్లు హైకోర్టు గుర్తించింది. హరిరామజోగయ్య, ఇతరుల పిటిషన్లతో కలిపి ఈడీ పిటిషన్ జతచేయాలని ఆదేశించింది. అన్ని పిటిషన్లను కలిపి ఈ నెల 13న విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది.

## కాంగ్రెస్ ‘ఓటు చోరీ’ ఆరోపణలను తిప్పికొట్టండి

- బీజేపీ శ్రేణులకు రాంచందర్ రావు పిలుపు



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్:** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న ‘ఓటు చోరీ’ ఆరోపణలను క్షేత్రస్థాయిలో బలంగా తిప్పికొట్టాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగానే ఎన్నికల కమిషన్ (ఈసీ) పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసిందని ఆయన స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, మీడియా ప్యానలిస్టులతో జరిగిన సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. దొంగ ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండించారు. వరుస ఎన్నికల్లో ఓటమి పాలవుతున్న కాంగ్రెస్ పార్టీ, రాజ్యాంగబద్ధ సంస్థలపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు.



# రాహుల్, విజయ్ భేటీ.. గంటపాటు చర్చలు

**చెన్నై,అమరావతి, ట్రైనెట్ న్యూస్:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, తమిళనాడు సీఎం విజయ్ శనివారం చెన్నైలో సమావేశమయ్యారు. విజయ్ నివాసంలోనే ఇద్దరు నేతలు సుమారు గంటపాటు చర్చలు జరిపారు. అనంతరం సమీపంలోని కేఫ్‌కు వెళ్లి కాఫీ, తిరమిసు, కుకీస్‌ను రుచి చూశారు. దీంతో ఈ భేటీ రాజకీయ వర్గాల్లోనే కాకుండా సోషల్ మీడియాలోనూ ఆసక్తికరంగా మారింది. చెన్నైలోని నీలాంకరైలో ఉన్న తన నివాసం వద్దకు వచ్చిన రాహుల్ గాంధీకి విజయ్ సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ రాజకీయ అంశాలపై చర్చించారు. ఆ తర్వాత కేఫ్‌కు వెళ్లిన నేతలు అక్కడికి వచ్చిన అభిమానులతో ముచ్చటించారు. అనంతరం కొందరితో సెల్ఫీలు దిగారు. రాహుల్ గాంధీ చెన్నైలో నిర్వహిస్తున్న ‘ఛాత్రోన్ కీ గూంజ్’ పేరుతో జరగనున్న యువజన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చారు. ఈ కార్యక్రమానికి లక్ష మందికి పైగా విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం హంగ్ పరిస్థితులు ఏర్పడటంతో కాంగ్రెస్, టీవీకే చేతులు కలిపిన విషయం తెలిసిందే. గతంలో డీఎంకేతో కలిసి ఉన్న కాంగ్రెస్.. విజయ్ పార్టీకి మద్దతు ప్రకటించింది. ఈ నేపథ్యంలో జరిగిన రాహుల్, విజయ్ భేటీ రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అధికారిక చర్చలతో పాటు ఇద్దరి మధ్య కనిపించిన స్నేహపూర్వక వాతావరణం కూడా అందరి దృష్టిని ఆకర్షించింది.

# పొదుపు చేసిన కృష్ణా జలాలను రాయలసీమకు ఇచ్చామని వెల్లడి

- పట్టిసీమ ద్వారా నీరందించిన సీఎం చంద్రబాబును కలిసిన కృష్ణా డెల్టా రైతులు
- చంద్రబాబును ‘ఏపీ వాటర్ మ్యాన్’ అంటూ శాలువాతో సత్కరించిన రైతులు



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. కూటమి అభ్యర్థుల గెలుపు బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రులదేనని స్పష్టంచేశారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసిన తరువాత సహచర మంత్రులతో సీఎం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. నవంబర్ 15 నాటికి ఎన్నికలు పూర్తి చేసి, రెగ్యులర్ పాలనలోకి వెళ్లాలన్నారు. స్థానిక ఎన్నికల్లో 100శాతం గెలవాల్సిందేనని చెప్పారు. మంత్రులు మరింత చురుగ్గా ఉండటంతోపాటు, కూటమి అభ్యర్థుల విజయానికి ఏవిధంగా ముందుకెళ్లాలన్న దానిపై దిశానిర్దేశం చేశారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన భేటీ అయిన ఏపీ క్యాబినెట్ స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. రాజీవ్ రంజన్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసింది. గ్రామ పంచాయతీ వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, జడ్పీ ఛైర్‌పర్సన్, మున్సిపల్ వార్డు మెంబర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్, మేయర్‌తో సహా 8 కేటగిరీల్లో రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు క్యాబినెట్ భేటీ అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు వెల్లడించారు. పంచాయతీ వార్డు మెంబర్స్‌లో బీసీలకు 26.73 శాతం రిజర్వేషన్లు, సర్పంచ్‌లలో 27.95 శాతం, ఎంపీటీసీలకు 25.55, ఎంపీపీల్లో 24.60, జడ్పీటీసీలకు 24.60 శాతం, జడ్పీ ఛైర్‌పర్సన్లకు 23.08 శాతం, అర్బన్ వార్డుమెంబర్లకు 32.78 శాతం మేర బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చేలా నిర్ణయించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్లలో 32.03 శాతం, మేయర్లలో 35.02 శాతం మేర రిజర్వేషన్లు ఖరారు చేశారు.



## తెలంగాణలోని ప్రకృతి అందాలకు మరింత ప్రాచుర్యం

**ఐటీ సంస్థలకు ఉప ముఖ్యమంత్రి భట్టి పిలుపు**

**ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానం**

**హైదరాబాద్,అమరావతి, ట్రైనెట్ న్యూస్:** తెలంగాణలోని ప్రకృతి అందాలకు మరింత ప్రాచుర్యం కల్పించడంతోపాటు పర్యావరణహిత పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ఐటీ సంస్థల తోడ్పాటు తీసుకోవడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో పలు ఐటీ కంపెనీల సీఈఓలు, ముఖ్య ప్రతినిధులతో శుక్రవారం రాత్రి సమావేశం నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు,

మిగతాది 2లో

## భూసేకరణకు రాష్ట్రాలకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు

- భూసేకరణపై కేంద్రం కీలక ప్రకటన
- భూసేకరణకు రాష్ట్రాలకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని వెల్లడి
- ప్రస్తుతం జరుగుతున్న భూసేకరణ చట్టవిరుద్ధమని స్పష్టీకరణ

మిగతాది 2లో

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

ఆదివారం , అక్టోబర్,11, 2026

www.trinetnews.com

# భావాలను వ్యక్తీకరించడానికి సాహిత్యం అద్భుతమైన మార్గం

## బ్రహ్మానందం



**తుళ్లూరు, అమరావతి, ట్రైనెట్ న్యూస్:**సాహిత్యం మానవ భావోద్వేగాలకు భాష వంటిదని, మన భావాలను అందంగా వ్యక్తీకరించడానికి సాహిత్యం ఒక అద్భుతమైన మార్గం అని ప్రముఖ సినీ హాస్యనటుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత బ్రహ్మానందం అన్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో అక్టోబరు 7 నుంచి 9వ తేదీ వరకు జరిగిన అమరావతి లిటరేచర్ ఫెస్ట్ (ఏఎల్ఎఫ్)–2026 ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానం నిరంతరం అభివృద్ధి చెందుతున్నప్పటికీ, మానవ అనుభవాలను, సాంస్కృతిక జ్ఞాపకాలను, తరతరాల విజ్ఞానాన్ని కథలు, కవిత్వం, ప్రాచీన సాహిత్య గ్రంథాలు శాశ్వతంగా పదిలపరుస్తాయని ఆయన పేర్కొన్నారు. వేమన, శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ), ధూర్జటి వంటి ప్రముఖ కవులు, రచయితల రచనలు నేటికీ సమాజానికి ఎంతో స్ఫూర్తినిస్తున్నా యన్నారు. సాహిత్యాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావ డంతో పాటు, దానిలోని భావాలను సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యేలా వివరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. భాగవతం, భగవద్గీత వంటి ప్రాచీన గ్రంథాలు, శాస్త్రీయ కవిత్వం, కథలు, ఇతర సృజనాత్మక ప్రక్రియలు జీవిత పరమార్థం, విలువలు, మానవతా దృక్పథం వంటి అంశాలను అన్వేషించేందుకు విభిన్న మార్గాలను చూపుతాయని వివరించారు. ఈ సాహిత్య సంపదను పరిరక్షించి, అందులోని విజ్ఞానాన్ని భావితరాలకు అందించడం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. యువతలో పఠనాసక్తిని పెంపొందించాల్సిన ఆవశ్యకతను ప్రస్తావిస్తూ, సాహిత్యం ఊహాశక్తిని, భావోద్వేగ అవగాహనను, స్వతంత్ర ఆలోచనా ధోరణిని పెంపొందిస్తుందని బ్రహ్మానందం పేర్కొన్నారు. కంప్యూటర్లు మానవ సామర్థ్యాలను విస్తరిస్తే, సాహిత్యం జ్ఞానానికి మానవీయ కోణాన్ని జోడిస్తుందని అన్నారు. ఇతరుల పట్ల సానుభూతిని పెంపొందించడం, మానవ సంబంధాలను అర్థం చేసుకోవడం, విభిన్న అనుభవాలపై అవగాహన కల్పించడం ద్వారా సాహిత్యం మనిషిని మరింత మానవీయంగా తీర్చిదిద్దుతుందని వివరించారు.ఎస్ఆర్ఎం యూనివర్సిటీ–ఏపీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సీహెచ్ సతీశ్ కుమార్ మాట్లాడుతూ.. యువతకు సాహిత్య ప్రపంచాన్ని చేరువ చేయడానికి, విభిన్న భావాలు, సంస్కృతులు, దృక్పథాలతో పరిచయం కల్పించడానికి అమరావతి లిటరేచర్ ఫెస్ట్ ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు.

# కరవుపై 12న మంత్రులతో రేవంత్‌రెడ్డి సమీక్ష

**ఈ నెల 12న ఉన్నతస్థాయి సమావేశం**

**ఎల్ నినో ప్రభావంతో 17శాతం తగ్గిన వర్షపాతం**

**రాష్టంలోని 320 మండలాల్లో తీవ్ర కరవు ప్రభావం**

**కేంద్రం నుంచి రూ.20,000 కోట్ల ప్యాకేజీ కోరిన రాష్ట్ర ప్రభుత్వం**



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** తెలంగాణలో నెలకొన్న తీవ్ర కరవు పరిస్థితులు, సహాయక చర్యలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు. అక్టోబర్ 12న మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయి, రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం, దాని పర్యవసానాలపై ఆయన సమీక్ష జరపనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా వర్షాభావ ప్రాంతాలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం తక్షణమే చేపట్టాల్సిన చర్యలపై లోతుగా చర్చిస్తారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ వంటి కీలక అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఎల్ నినో ప్రభావంతో ఈసారి రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదైనట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అక్టోబర్ 6 నాటి ప్రాథమిక అంచనాల ప్రకారం.. రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకు గాను 18 జిల్లాల్లోని 320 మండలాల్లో తీవ్ర కరవు ఛాయలు అలుముకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 621 మండలాల్లో దాదాపు సగం మండలాలు కరవు ప్రభావానికి గురైనట్లు అధికారిక వర్గాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్రాన్ని కరవు పీడిత ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. తక్షణ సహాయం కింద రూ. 20,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసింది. మంత్రివర్గ ఉపసంఘం చేపడుతున్న చర్యలు, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు, రైతు సంఘాలు, నిపుణుల నుంచి సలహాలు స్వీకరించడం వంటి అంశాలు కూడా ఈ భేటీలో చర్చకు వచ్చే అవకాశం ఉంది.మరోవైపు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# ఢిల్లీ నిరసనలపై కేంద్రం ఆంక్షలు.. సుప్రీంకోర్టు కీలక నిర్ణయం



**ఢిల్లీ,అమరావతి, ట్రైనెట్ న్యూస్:** ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దుపై సుప్రీంకోర్టు కీలకంగా స్పందించింది. ఈ నెల 9న ఇచ్చిన ఆదేశాలను అధికారులు ఉల్లంఘించారంటూ దాఖలైన పిటిషన్‌పై ఆదివారం ప్రత్యేకంగా విచారణ చేపట్టనుంది. నిరసనల సమయంలో ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయకూడదని కోర్టు స్పష్టం చేసినప్పటికీ.. ఆంక్షలు కొనసాగించారన్నది పిటిషనర్ ఆరోపణ.జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనతో కూడిన ప్రత్యేక ధర్మాసనం ఈ కేసును విచారించనుంది. న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌తో పాటు, నిరసనల సమయంలో పలువురిని నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌నూ ధర్మాసనం పరిశీలించనుంది.

## నిరసనకారుల నిర్బంధంపైనా విచారణ

ఢిల్లీలో శనివారం జరిగిన నిరసనల సందర్భంగా ప్రతిపక్ష నేతలను ముందస్తుగా నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. నలుగురు మాజీ ముఖ్యమంత్రులు సహా ప్రతిపక్ష నేతలను నిర్బంధించడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు.శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును అణచివేయడానికి ముందస్తు నిర్బంధాన్ని ఉపయోగించకూడదని ఆమె వాదించారు. నిరసనకారులను రోడ్లపై నుంచి, ప్రతిపక్ష నేతలను వారి ఇళ్ల నుంచి పోలీసులు తీసుకెళ్లడంపైనా ప్రశ్నించారు.

## ముగ్గురు ఉన్నతాధికారులపై చర్యలు కోరుతూ పిటిషన్

కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్సీ) ఛైర్‌పర్సన్ డి.థారాపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని త్రిపాఠి కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా పట్టించుకోలేదని ఆరోపించారు.మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దు కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలపై కోర్టు ఇంకా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదు.

## అక్టోబర్ 9న సుప్రీంకోర్టు ఏమంది?

ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టనున్న నేపథ్యంలో 57 మెట్రో స్టేషన్లను మూసివేయాలని ఢిల్లీ పోలీసులు సూచించారు. న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్లకు వచ్చే మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లపైనా ఆంక్షలు విధించారు. ఆ తర్వాత డీఎంఆర్సీ మూసివేతల సంఖ్యను 45కి తగ్గించింది.ఈ ఆంక్షలపై విచారణ సందర్భంగా ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయడం సరికాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. భద్రతా అవసరాలను దృష్టిలో పెట్టుకుని సేవలను నియంత్రించవచ్చని, కానీ పూర్తిగా నిషేధించకూడదని స్పష్టం చేసింది. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే ట్రాఫిక్ సూచనలు ఇవ్వాలని, శాంతియుత నిరసనలకు తగిన సౌకర్యాలున్న ప్రత్యామ్నాయ ప్రాంతాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించింది.

# తెలంగాణలోని ప్రకృతి అందాలకు మరింత ప్రాచుర్యం

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** సీఎస్ సంజయ్ జాజుతోపాటు అటవీ, పర్యాటకశాఖల ఉన్నధికారులు హాజరయ్యారు. వివిధ ఐటీ సంస్థల సీఈవోలు, ప్రముఖులు... రాజన్న(టీసీఎస్), కిరణ్ చెరుకూరి(హెచ్‌సీఎల్), చింతలపాటి శ్రీనిరాజు(ఐ ల్యాబ్స్), మమత మద్దిరెడ్డి(హెచ్ఎస్‌బీసీ), వినయ్ అగర్వాల్(టెక్ మహీంద్ర), రామ్‌కుమార్ (జెన్‌ప్యాక్), చంద్రశేఖర్‌శర్మ(సీటీఆర్ఎల్ఎస్) తదితరులు పాల్గొన్నట్లు అటవీ శాఖ వెల్లడించింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ... "తెలంగాణలో ఎకో, ఫారెస్ట్, టెంపుల్ టూరిజం అభివృద్ధిలో ఐటీ సంస్థలు భాగస్వాములు కావాలి. ఐటీ ఉద్యోగులు వారాంతాల్లో కుటుంబాలతో కలిసి పర్యాటక ప్రాంతాల్ని సందర్శించేలా ప్రోత్సహించాలి. ప్రాణహిత–చేవెళ్ల, కాళేశ్వరం ప్రాజెక్టులకు, కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వులకు ప్రాచుర్యం కల్పించాలి. ఫ్యూచర్‌సిటీలో ఐటీ సంస్థలు, పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టాలి. డిసెంబరులో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ సదస్సులో భాగంగా దేశంలోని ప్రధాన నగరాల్లో రోడ్‌షోలు నిర్వహిస్తాం" అని తెలిపారు.

## ఇంటర్నెట్, సౌకర్యాల మెరుగుదల

అటవీ ప్రాంతాల్లో పర్యాటక సౌకర్యాల మెరుగుదల, ఇంటర్నెట్ కనెక్టివిటీ, డిజిటల్ వేదికల ద్వారా ప్రచారం చేయడం వంటి అంశాలపై ఐటీ సంస్థల ప్రతినిధులతో ప్రభుత్వం చర్చించింది. తెలంగాణలోని ఎకో టూరిజం ప్రాజెక్టులు, ప్రకృతి అందాలు, పర్యాటక ఆకర్షణలు, సందర్శకులకు అందుబాటులో ఉన్న అవకాశాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఐటీ కంపెనీల ప్రతినిధులకు అటవీశాఖ వివరించింది. ఈ సమావేశంలో అటవీ సంరక్షణ ప్రధాన అధికారి(పీసీసీఎఫ్, హెచ్ఓఎఫ్ఎఫ్) వినయ్ కుమార్, సీసీఎఫ్‌లు శరవణన్, ప్రియాంక వర్గీస్, క్షితిజ, పర్యాటకశాఖ డైరెక్టర్ రంజిత్‌నాయక్ పాల్గొన్నారు.

# రోడ్ టెండర్లలో వేల కోట్ల కుంభకోణం..

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** నచ్చిన సంస్థలకే కాంట్రాక్టులు కట్టబెట్టారని తక్కువ ధరకు బిడ్లు వేసిన సంస్థలను పక్కన పెట్టారు. ఐదు పని దినాల్లోనే టెండర్ల ప్రక్రియ ఎలా పూర్తి చేసారని లేఖలో ప్రశ్నించారుటెండర్లలో రూ.600 కోట్ల నష్టం జరిగిందన్న ఆరోపణలపై విచారణకు డిమాండ్ రేడియల్ రోడ్–1 టెండర్లపైనా అనుమానాలున్నాయని టెండర్లను రద్దు చేసి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ కాంట్రాక్టులపై కాగ్ ప్రత్యేక ఆడిట్ జరపాలి. రేడియల్ రోడ్ల టెండర్లపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు.అదే విధంగా ఇటీవల గజ్వేల్ వీ=హా రైతుపట్ల వ్యవహరించిన తీరుపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సమస్యను పరిష్కరించాల్సింది పోయి బాధను ఎగతాళి చేస్తారా? రైతును పురుగుల మందు తాగి చావలేదా అని అడుగుతారా? అన్నదాతల పట్ల ఇంత అమానవీయంగా వ్యవహరిస్తారా? అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్ వీ=హాపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# భూసేకరణకు రాష్ట్రాలకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు

మొదటి పేజీ తరువాయి

**। కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి భేటీ అనంతరం ప్రకటన**

**। ప్రస్తుతం కేవలం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని వెల్లడి**



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:**హైదరాబాద్ కేంద్రంగా నిర్మించ తలపెట్టిన మూడు హైస్పీడ్ రైల్ కారిడార్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ప్రస్తుతం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని, భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి ప్రతిపాదనలు పంపలేదని స్పష్టం చేసింది. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో ఎవరైనా భూసేకరణకు పాల్పడితే అది చట్టవిరుద్ధం అవుతుందని స్పష్టం చేసింది.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–పుణె హైస్పీడ్ రైల్ కారిడార్ల పురోగతిపై చర్చించారు. సమావేశం అనంతరం ఈ వివరాలను కిషన్ రెడ్డి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు."రైల్వే మంత్రి స్పష్టం చేసిన దాని ప్రకారం.. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి భూసేకరణ అభ్యర్థనలు పంపలేదు. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో జరుగుతున్న ఏ భూసేకరణ అయినా చట్టవిరుద్ధం" అని కిషన్ రెడ్డి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రాజెక్టుల అలైన్‌మెంట్ ఖరారైన తర్వాతే ఆ వివరాలను రాష్ట్ర ప్రభుత్వాలతో, రైతులతో పంచుకోవడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రైల్ కారిడార్లతో పాటు ఇతర ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో కేంద్రం చేసిన ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ భూసేకరణ ప్రయత్నాలను కొందరు రైతులు వ్యతిరేకిస్తున్న తరుణంలో ఈ స్పష్టత రావడం గమనార్హం.

# అఖిలేశ్ రెడీనా? అయోధ్య నుంచి పోటీకి యోగి బహిరంగ సవాల్!



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:**ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అయోధ్య నుంచి పోటీ చేయాలన్న సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సవాల్‌ను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వీకరించారు. అయితే ఒక షరతు విధించారు. అఖిలేశ్ కూడా అయోధ్య నుంచి బరిలోకి దిగాలని ప్రతి సవాల్ విసిరారు. ఇద్దరి మధ్య నేరుగా పోటీ జరగాలని అన్నారు. శనివారం బలరాంపూర్‌లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న యోగి ఈ వ్యాఖ్యలు చేశారు.అఖిలేశ్ యాదవ్‌పై యోగి తీవ్ర విమర్శలు చేశారు. సమాజ్‌వాదీ పార్టీకి కుటుంబం గురించి తప్ప మరో ఆలోచన లేదని ఎద్దేవా చేశారు. ఇటీవల ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ ఇద్దరు అభ్యర్థులను బరిలోకి దింపిందని చెప్పారు. వారిలో అఖిలేశ్ బాబాయి రామ్ గోపాల్ యాదవ్ ఒకరని, మరో సీటును పారిశ్రామికవేత్త ధన్‌రాజ్ పరిమల్ నత్వానీకి కేటాయించారని విమర్శించారు. వెనుకబడిన వర్గాలు, దళితులు, బ్రాహ్మణులు సహా ఇతర వర్గాలకు అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు.సమాజ్‌వాదీ పార్టీ చెప్పే 'పీడీఏ'కు కుటుంబ అభివృద్ధి సంస్థ, రాష్ట్రాన్ని ముంచే కూటమి అని కొత్త అర్థాలు చెబుతూ యోగి విమర్శలు గుప్పించారు. గతంలో సమాజ్‌వాదీ పార్టీ పాలనలో యువతకు ఉద్యోగాలు రాలేదని, రైతులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు.అయోధ్యలో గతంలో రోజుకు మూడు, నాలుగు గంటలే విద్యుత్ సరఫరా ఉండేదని, పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉండేవని యోగి అన్నారు. ఇప్పుడు ఆ నగరం రామరాజ్యానికి ఉదాహరణగా నిలుస్తోందని పేర్కొన్నారు.

# "ఓట్ల దొంగతనం"పై రాష్ట్రపతికి ఫిర్యాదు చేసిన విపక్షాలు

మొదటి పేజీ తరువాయి



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** రాష్ట్రపతిని కలిసిన అనంతరం ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ సహా పలువురు విపక్ష నేతల ప్రతినిధి బృందం రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపది ముర్ముతో సమావేశ మైంది. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నా యని, భారత ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వారు రాష్ట్రపతికి ఒక వినతిపత్రం సమర్పించారు.సమావేశం అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కలిసి భారత ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని రాష్ట్రపతికి తెలియజేశామని చెప్పారు. "మా ఆరోపణలను నిరూపించేందుకు ఆధారాలు ఇవ్వాలని ఆమె కోరారు. ఆమెకు సమయం ఉన్నప్పుడు తప్పకుండా ఆధారాలను సమర్పిస్తాం" అని రాహుల్ తెలిపారు. రాష్ట్రపతి తమ వాదనలను తిరస్కరించలేదని, ప్రశ్నించలేదని, సమావేశం సంతృప్తికరంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ అంశంపై సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించి, ప్రధాన న్యాయమూర్తికి కూడా ఒక వినతిపత్రం అందజేస్తామని రాహుల్ ప్రకటించారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. రాష్ట్రపతి తమ వాదనలను ఓపికగా విన్నారని తెలిపారు. "ఓట్ల దొంగతనంపై మేం నాలుగు రోజులుగా చేస్తున్న ఆందోళనల గురించి రాష్ట్రపతికి వివరించాం. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ చేసిన తీవ్రమైన తప్పిదాన్ని, ఎన్నికల కమిషన్ పనితీరుపై మా ఆందోళనలను తెలియజేశాం. ఈవీఎంలను పక్కనపెట్టి, బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహించాలని మేం డిమాండ్ చేశాం" అని ఖర్గే వివరించారు.టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ.. "మేం వినతిపత్రం ఇచ్చాం. దీనిపై విచారణ జరుపుతానని, వివరాలు పరిశీలిస్తానని, ఆధారాలు కావాలని ఆమె చెప్పడాన్ని మేం సానుకూల దృక్పథంతో చూస్తున్నాం. దేశ ప్రజలు ఆందోళనగా ఉన్నారు, రాజ్యాంగ పరిరక్షకురాలిగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆమెను కోరాం" అని అన్నారు.ఈ ప్రతినిధి బృందంలో జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఎన్సీపీ–ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే, సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రాజీవ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు. గత కొద్ది రోజులుగా ఎన్నికల కమిషన్, ఓటర్ల జాబితా సవరణ తీరుపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
ఆదివారం, అక్టోబర్,11, 2026
www.trinetnews.com

# ప్రతిపక్షాలు అతిగా ప్రవర్తిస్తున్నాయి
## మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10 :
సీఈసీ రాజీనామా, 'సర్' ప్రక్రియ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనలపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ప్రతిపక్షాలు అతిగా ప్రవర్తిస్తున్నాయంటూ ఫైర్ అయ్యారు. రాజ్యాంగబద్ధ సంస్థను రాజకీయాలతో ముడిపెట్టడం, వ్యక్తిగత విమర్శలు సరికాదన్నారు. నిరాధార ఆరోపణలతో సీఈసీ, ప్రధాని రాజీనామా చేయాలనే డిమాండ్ సమంజసం కాదని చెప్పుకొచ్చారు. ఓట్లు మూకుమ్మడిగా తొలగించారనేది అపోహ మాత్రమే అని స్పష్టం చేశారు. గెలిస్తే తమ ఘనత అని.. ఓడిపోతే ఈవీఎమ్‌లను నిందించడం హాస్యాస్పదమంటూ వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు.ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని వెంకయ్య అన్నారు. దేశాన్ని కించపరిచే ప్రయత్నం చేయొద్దన్నారు. ఇప్పటికే కొన్ని పాశ్చాత్య పశ్చిమ దేశాలు.. భారత్ ఎదుగుదలను చూసి ఓర్వలేకపోతున్నాయని తెలిపారు. 'మన దేశంలో జరిగే వ్యవస్థను మనమే అవహేళన చేయడం మంచికాదు' అని అన్నారు. సీఈసీ నియామకంలో సీజేఐ ఉండటం సరైంది కాదన్నారు. ఓట్లను ఏఐ ద్వారా తొలగించేస్తున్నారని



ఆరోపణలు చేస్తున్నారని.. అసలు ఏఐని ఉపయోగించడం లేదని స్పష్టం చేశారు.
భారతదేశం దివాళా తీసిందని.. దేశంలోని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఆరోపించారని మాజీ ఉపరాష్ట్రపతి అన్నారు. ఆ వ్యాఖ్యలతో కోపంతో పాటు ఆవేదన వ్యక్తం చేసినట్లు చెప్పారు. అయితే మరుసటి రోజే ప్రపంచంలోకల్లా అతి వేగంగా ముందుకు వెళ్తున్న ఆర్థిక వ్యవస్థ భారతదేశం అంటూ అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ప్రకటన ఇచ్చిందని అన్నారు. ఈ ఖ్యాతి కేవలం ప్రధాని మోదీది మాత్రమే కాదని ప్రజలదని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

# ఐపీయూ నూతన అధ్యక్షుడిగా మిల్టన్ డిక్ ఎన్నిక అరుషాలో ముగిసిన 153వ అంతర్ పార్లమెంటరీ యూనియన్ సభ

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 10:
టాంజానియాలోని అరుషాలో నిర్వహించిన 153వ అంతర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపీయూ) సభ అక్టోబరు 9న ముగిసింది. చివరి రోజు జరిగిన ఐపీయూ పాలక మండలి సమావేశంలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నేతృత్వంలోని భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం పాల్గొంది. సమావేశంలో ఐపీయూ అధ్యక్ష ఎన్నికతోపాటు ప్రత్యేక సమావేశాల నివేదికలు, మిగిలిన అజెండా అంశాలను చర్చించారు.
ఐపీయూ అధ్యక్ష ఎన్నికలో భారత్‌కు కేటాయించిన మూడు ఓట్లను హరివంశ్, లోక్‌సభ సభ్యులు అనురాగ్ సింగ్ ఠాకూర్, కమల్‌జీత్ సెహ్రావత్ వినియోగించుకున్నారు. రహస్య బ్యాలెట్ ద్వారా జరిగిన ఎన్నికలో ఆస్ట్రేలియా ప్రతినిధుల సభ స్పీకర్ మిల్టన్ డిక్ తదుపరి ఐపీయూ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.
ఫలితం ప్రకటించిన అనంతరం హరివంశ్, భారత ప్రతినిధి బృంద సభ్యులు మిల్టన్ డిక్‌ను ప్రత్యక్షంగా అభినందించి, ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం లోక్‌సభ స్పీకర్ పంపిన అభినందన లేఖను రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సస్మిత్ పాత్రా ఆయనకు అందజేశారు.
పాలక మండలి సమావేశం అనంతరం జరిగిన సభలో అరుషా ప్రకటనను ఆమోదించారు. దివ్యాంగుల హక్కులు,



సాధికారతను ప్రోత్సహించేందుకు పార్లమెంటరీ వ్యూహాల ద్వారా అందరికీ సమ్మిళిత సామాజిక అభివృద్ధి సాధించాలనే తీర్మానానికి కూడా ఆమోదం తెలిపారు. హిమాలయ ప్రాంతంతోపాటు ఇతర దుర్బల ప్రాంతాల్లో వాతావరణ సంబంధిత విపత్తులను ఎదుర్కొనేందుకు, విపత్తులను తట్టుకునే సామర్థ్యాన్ని బలోపేతం చేసేందుకు అత్యవసర పార్లమెంటరీ చర్యలు చేపట్టాలనే తీర్మానాన్ని స్వీకరించారు.
అనంతరం టాంజానియా జాతీయ అసెంబ్లీ స్పీకర్, సభ అధ్యక్షుడు ముస్సా అజ్జాన్ జుంగు సమావేశాలు ముగిసినట్లు ప్రకటించారు. అక్టోబరు 5 నుంచి 9 వరకు జరిగిన ఈ సభలో భారత ప్రతినిధి బృందం చర్చల్లో పాల్గొని, తీర్మానాలు, తుది నిర్ణయాల రూపకల్పనకు సహకరించింది.

# పట్టభద్రుల మద్దతు కూడగట్టండి.. కాంగ్రెస్ శ్రేణులకు పొంగులేటి పిలుపు

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:
ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని.. ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. త్వరలోనే మరిన్ని ఉద్యోగ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్లు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా నిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్



ప్రభుత్వమని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు పొందేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఓటరుకు వివరించాలని పార్టీ నాయకులు.. కార్యకర్తలకు సూచించారు.

# సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం
## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10 :
సమాజానికి ఉపయోగపడే సృజనాత్మక ఆలోచనలతో ముందుకొచ్చే ప్రతి ఒక్కరినీ తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 'కీర్తన అకాడమీ ఆఫ్ మ్యూజిక్', ప్రముఖ నేపథ్య గాయకుడు నేమాని పార్థు ఆధ్వర్యంలో రూపొందించిన 'భాగవతామృతం' (దృశ్య–శ్రవణ పద్యకథా మాలిక) మొదటి సంచికను బంజారాహిల్స్ లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో శనివారం ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ సమాజంలో నైతిక విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, పురాణాలు, ఇతిహాసాలపై అవగాహన తగ్గుతోందన్నారు. ఇలాంటి తరుణంలో... మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భాగవతంలోని పద్యాలు, వాటి అంతరార్థాన్ని పిల్లలు, యువతకు సులభంగా అర్థమయ్యేలా ఆహ్లాదకరమైన సంగీతం, ఆకట్టుకునే దృశ్యరూపకంతో "భాగవతామృతం" పేరిట అందుబాటులోకి తీసుకురావడం ఎంతో అభినందనీయమన్నారు. విజ్ఞానంతో పాటు విలువలనూ పెంపొందించే ఇలాంటి తరహా సృజనాత్మక ప్రయోగాలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. భాగవతాన్ని ప్రతి ఇంట్లో వినపడేలా చేసేందుకు కృషి చేసిన కీర్తన అకాడమీ ఆఫ్ మ్యూజిక్ నిర్వాహకులను, గాయకుడు నేమాని పార్థును మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో గనుల శాఖ ప్రత్యేక అధికారి బీఆర్వీ సుశీల్ కుమార్, భోగరాజు మూర్తి, పార్థు నేమాని తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబరు 11 నుంచి 20వ తేదీ వరకు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

తిరుమల,ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:
తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో అక్టోబరు 11 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ మధ్యాహ్నం 3 నుండి 4.30 గంటల వరకు ఆలయంలోని శ్రీకృష్ణస్వామి ముఖ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, ఇతర పండ్ల రసాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. అదేవిధంగా సాయంత్రం ఊంజల్‌సేవ నిర్వహిస్తారు.
అక్టోబరు 20వ తేదీ విజయదశమినాడు శ్రీపద్మావతి అమ్మవారు రాత్రి 7.45 గంటలకు విశేషమైన గజ వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు.
**ఆర్జిత సేవలు రద్దు** నవరాత్రి ఉత్సవాల కారణంగా ఈ 10 రోజుల పాటు కల్యాణోత్సవంను రద్దు చేయడమైనది. అదేవిధంగా, అక్టోబరు 16న లక్ష్మీపూజ సేవలు రద్దయ్యాయి.

# హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల్లో ప్రతి వార్డుకు రూ.5 లక్షల నిధులు
## పట్టణాలు, గ్రామాల సమగ్ర అభివృద్ధే నా బాధ్యత -- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**- ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలి**
**- వచ్చే వర్షాకాలం వరకు సాగర్ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి**
**- రబీలో తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని రైతులకు సూచన**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:
హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధికి రూ.5 లక్షల చొప్పున నిధులు కేటాయించనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. శనివారం హైదరాబాద్‌లోనిరాష్ట్రసచివాలయంలోహుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపల్ పాలకవర్గాల సభ్యులు , ముఖ్య నాయకులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీల అభివృద్ధి, వార్డుల వారీగా ప్రజా సమస్యలు, మౌలిక వసతుల కల్పన, సాగునీటి పరిస్థితులు తదితర అంశాలపై



సమీక్షించారు. ఈసందర్భంగామంత్రిమాట్లాడుతూ, మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు ప్రస్తుతం అందుబాటులో లేనప్పటికీ, ప్రతి వార్డులో అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.5 లక్షల చొప్పున నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల అంతర్గత నిధుల కేటాయింపులో పరిమితులు ఉన్నప్పటికీ, అభివృద్ధి పనులకు నిధుల కొరత అడ్డంకిగా మారకుండా కృషి చేస్తానన్నారు.

**ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నా**
రాష్ట్రస్థాయిలో,జాతీయస్థాయిలోపనిచేసే అవకాశం తనకు లభించిందని, ఆ బాధ్యతలకు తగిన విధంగా ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఎంతటి బాధ్యతల్లో ఉన్నప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండేది తానేనని స్పష్టం చేశారు.
వరుసగాఏడుసార్లుప్రజాప్రతినిధిగా ఎన్నికైనప్పటికీ హైదరాబాద్‌లో అద్దె ఇంట్లోనే నివసిస్తున్నానని, వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజాసేవకే అధిక ప్రాధాన్యంఇస్తున్నాననితెలిపారు. తనకున్నసమయాన్నిపూర్తిగాప్రజలసంక్షేమం,నియోజకవర్గ అభివృద్ధి, తనకు అప్పగించిన శాఖల సమర్థ నిర్వహణ కోసం వినియోగిస్తున్నానన్నారు. ఒక్క గంట కూడా సెలవు ప్రజల కోసమే తపిస్తున్నానని చెప్పారు.

**ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పనిచేయాలి**
మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులుతమతమస్థాయిలోబాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పాత్రను సమర్థంగా నిర్వహిస్తూ క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

# అటవీ హక్కుల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి కార్యాచరణ కోల్‌కతాలో ఎనిమిది రాష్ట్రాలతో కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సమీక్ష

**అటవీ హక్కుల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి కార్యాచరణ కోల్‌కతాలో ఎనిమిది రాష్ట్రాలతో కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సమీక్ష**

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 10:
అటవీ హక్కుల చట్టం--2006 అమలును వేగవంతంచేసేందుకుజిల్లాలవారీగాకాలపరిమితితోకూడినకార్యాచరణప్రణాళికలురూపొందించాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు సూచించింది. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం,తిరస్కరించిన దరఖాస్తుల పునఃసమీక్ష, గుర్తించిన హక్కులను రెవెన్యూ, అటవీ రికార్డుల్లో నమోదు చేయడంపై దృష్టి సారించాలని పేర్కొంది.పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో అక్టోబరు 9న నిర్వహించిన రెండో ప్రాంతీయ సమీక్ష సదస్సులో పశ్చిమ బెంగాల్, అసోం, త్రిపుర, ఝార్ఖండ్, ఒడిశా, బిహార్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల గిరిజన సంక్షేమ, రెవెన్యూ, అటవీ శాఖల ఉన్నతాధికారులు, గిరిజన పరిశోధనా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్న జిల్లాల కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, ఐటీడీఏ, ఐటీడీపీ ప్రాజెక్టు అధికారులు కూడా హాజరయ్యారు.
దేశవ్యాప్తంగా 2026 ఆగస్టు 31 నాటికి 54 లక్షలకు పైగా అటవీ హక్కుల దరఖాస్తులు అందగా, సుమారు 25 లక్షల హక్కు పత్రాలు పంపిణీ చేసినట్లు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి తెలిపారు. దాదాపు 11 లక్షల




దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్‌లో ఉండగా, 18 లక్షలకు పైగా తిరస్కరణకు గురయ్యాయని వెల్లడించారు. మధ్యప్రదేశ్, ఒడిశా, అసోంలోని కొన్ని జిల్లాల్లో పెండింగ్ అధికంగా ఉన్నట్లు పేర్కొన్నారు. చట్టం, నిబంధనలకు అనుగుణంగా పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించడంతోపాటు తిరస్కరించిన దరఖాస్తులను సమీక్షించాలని సూచించారు.అటవీఆధారిత సమాజాల హక్కులు, గౌరవం, ఆకాంక్షలు సమ్మిళిత, సుస్థిర అభివృద్ధికి కేంద్రంగా ఉండాలని గిరిజన వ్యవహారాల శాఖ కార్యదర్శి పేర్కొన్నారు. సామూహిక అటవీ వనరుల హక్కుల గుర్తింపుతోపాటు వాటిని వినియోగించుకునేందుకుగ్రామసభల సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు. సామూహిక అటవీ వనరుల నిర్వహణ ప్రణాళికలను రూపొందించి అమలు చేసేందుకు గ్రామసభలకు సహకారం అందించాలని, అటవీ శాఖ నిర్వహణ ప్రణాళికలతో అనుసంధానించే ప్రక్రియలో గ్రామసభల అధికారానికి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.ప్రత్యేకించి బలహీన గిరిజన సమూహాలైన పీవీటీజీల నివాస ప్రాంత హక్కుల గుర్తింపునకు ఆయా సమూహాలవారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సంప్రదాయ సంస్థలు, సంబంధిత గ్రామసభల భాగస్వామ్యంతో ఈ ప్రక్రియ చేపట్టాలని పేర్కొన్నారు. గుర్తించిన హక్కులను ఖచ్చితమైన మ్యాప్‌లతో రెవెన్యూ, అటవీ రికార్డుల్లో నమోదు చేసి, భూముల ఉత్పాదక వినియోగం, గృహ నిర్మాణం,జీవనోపాధిపథకాలతోఅనుసంధానించాలని తెలిపారు.అటవీ హక్కుల రికార్డుల డిజిటలీకరణ, ప్రభుత్వ రికార్డుల్లో హక్కు పత్రాల అనుసంధానం, హక్కుదారులకు జీవనోపాధి పథకాలు, రుణ సదుపాయాలు కల్పించడంలో ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను ఆ రాష్ట్ర అధికారులు వివరించారు. పీవీటీజీల నివాస ప్రాంత హక్కుల గుర్తింపులో ఒడిశా, ఛత్తీస్‌గఢ్ చేపట్టిన చర్యలను కేంద్ర అధికారులు ప్రశంసించారు.సదస్సులో జాతీయ అటవీ హక్కుల పోర్టల్, మొబైల్ యాప్‌ను ప్రదర్శించారు. రాష్ట్రాలు తమ అటవీ హక్కుల రికార్డులను ఏపీఐ ద్వారా అనుసంధానించాలని, గణాంకాల్లో వ్యత్యాసాలను సరిదిద్ది నెలవారీ ప్రగతి నివేదికలను సకాలంలో సమర్పించాలని సూచించారు. ఎనిమిది రాష్ట్రాల అధికారులు తమ పురోగతి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, సామూహిక అటవీ వనరులు, నివాస ప్రాంత హక్కుల గుర్తింపునకు రూపొందించిన కార్యాచరణను వివరించారు.ఖ

# ఆసియా క్రీడల పతక విజేతలతో వారణాసిలో సైకిల్ ర్యాలీ రేపు 94వ 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 10:
యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తూ, మాదకద్రవ్యాల రహిత భారత్ నిర్మాణమే లక్ష్యంగా వారణాసిలో అక్టోబరు 11న 94వ 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమం నిర్వహించనున్నారు. 'వికసిత్ భారత్ కోసం మాదకద్రవ్యాల రహిత యువత' ఇతివృత్తంతో ఉదయం 6 గంటల నుంచి నమో ఘాట్ నుంచి సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయంలోని దీక్షా మండపం వరకు సైకిల్ ర్యాలీ జరగనుంది.కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక, ఉపాధి శాఖల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. యువత, క్రీడాభిమానులు, ఫిట్‌నెస్ ఔత్సాహికులు, ప్రజలతోపాటు 2026 ఐచి--నగోయా ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన భారత క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.మహిళల 400 మీటర్ల పరుగులో కాంస్యం సాధించిన ప్రాచీ చౌధరి, మహిళల 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్, 5000 మీటర్ల పరుగులో రెండు కాంస్య పతకాలు




గెలుచుకున్న పారుల్ చౌధరి ర్యాలీలో పాల్గొననున్నారు. మిక్స్‌డ్ 4ఐ400 మీటర్ల రిలేలో రజతం, పురుషుల 4ఐ400 మీటర్ల రిలేలో కాంస్యం సాధించిన జయ్ కుమార్, భారత హాకీ జట్టులో సభ్యుడిగా స్వర్ణ పతకం అందుకున్న రాజ్ కుమార్ పాల్ కూడా హాజరుకానున్నారు. వీరి భాగస్వామ్యం యువతకు క్రమశిక్షణ, పట్టుదల, నిత్య సాధన ప్రాధాన్యాన్ని తెలియజేయనుంది.
నమో ఘాట్‌లో యోగా, జుంబా, సరదా ఆటలు, ఇతరభాగస్వామ్యకార్యక్రమాలనుఏర్పాటుచేయనున్నారు. సైక్లింగ్,నడక,శారీరకవ్యాయామాన్ని రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని ఈ కార్యక్రమంద్వారా ప్రజలకు పిలుపునివ్వనున్నారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించడంలో కుటుంబాలు, విద్యాసంస్థలు, సమాజం, క్రీడాకారుల సమష్టి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించనున్నారు.
కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారత సైక్లింగ్ సమాఖ్య, రాహ్‌గిరి ఫౌండేషన్, 'మై భారత్' సహకారంతో ఈ కార్యక్రమం జరుగుతోంది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో భారత క్రీడా ప్రాధికార సంస్థ కేంద్రాలు, ఖేలో ఇండియా కేంద్రాల్లోనూ సైక్లింగ్ కార్యక్రమాలు ఏకకాలంలో నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా 6 వేలకు పైగా నమో ఫిట్ ఇండియా క్లబ్‌లు ప్రతి వారం ఈ ఉద్యమంలో భాగస్వామ్యమవుతున్నాయి.

# రక్షణ రంగంలో స్వావలంబనతో పాటు అంతర్జాతీయ సహకారం కీలకం
## తరంగ్ శక్తి--2026లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

న్యూ ఢిల్లీ, అక్టోబరు 10 (ట్రైనెట్ న్యూస్):
ఆధునిక యుద్ధ సవాళ్లను ఎదుర్కొనేందుకు రక్షణ రంగంలో స్వావలంబన, సాంకేతిక ఆవిష్కరణలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలు కీలకమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ వైమానిక స్థావరంలో శనివారం నిర్వహించిన 'తరంగ్ శక్తి--2026' బహుళ దేశాల వైమానిక విన్యాసాల్లో పాల్గొన్న సిబ్బందిని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.
"దేశాలు వేరు.. విమానాలు వేరు.. అనుభవాలు వేరు.. కానీ ఆకాశం ఒక్కటే. ఇదే తరంగ్ శక్తి సందేశం" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో సైనిక శక్తిని నిర్దేశించేది పరిస్థితులను గుర్తించడం, అర్థం చేసుకోవడం, నిర్ణయాలు



తీసుకోవడం, చర్యలు చేపట్టడంలో చూపే వేగమేనని తెలిపారు. రాబోయే కాలంలో రక్షణ సంబంధాలు ఆయుధ వ్యవస్థలకే పరిమితం కాకుండా సాంకేతికత, పరస్పర విశ్వాసంపై ఆధారపడతాయని అన్నారు.భారత వైమానిక దళం ఆధ్వర్యంలో సెప్టెంబరు 26 నుంచి అక్టోబరు 12 వరకు జరుగుతున్న ఈ రెండో విడత విన్యాసాల్లో ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఫ్రాన్స్, జర్మనీ, శ్రీలంక, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అమెరికా వైమానిక దళాలు పాల్గొంటున్నాయి. మరో 32 దేశాలు పరిశీలకులుగా హాజరయ్యాయి. విన్యాసాలను విజయవంతంగా నిర్వహిస్తున్న భారత వైమానిక దళాన్ని, సంబంధిత సంస్థలు, సిబ్బందిని రక్షణ మంత్రి అభినందించారు. వివిధ దేశాల భాగస్వామ్యం వృత్తిపరమైన అవగాహనను, కార్యాచరణ సహకారాన్ని బలోపేతం చేసిందన్నారు. పాల్గొన్న బృందాలు విలువైన అనుభవాలతో పాటు భారత సామర్థ్యాలు, దృక్పథంపై మరింత అవగాహనతో స్వదేశాలకు తిరిగి వెళ్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రేపు చెన్నైలో ప్రధాని మోదీ పర్యటన రూ.13 వేల కోట్లకు పైగా అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపన పూనమల్లి--వడపళని మెట్రో మార్గం ప్రారంభించనున్న ప్రధాని

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 10:**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అక్టోబరు 11న తమిళనాడులోని చెన్నైలో పర్యటించనున్నారు. మెట్రో రైలు, జాతీయ రహదారులు, రైల్వేలు, ఓడరేవులు, పెట్రోలియం, విద్యారంగాలకు సంబంధించి రూ.13 వేల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించి, మరికొన్నింటిని జాతికి అంకితం చేయనున్నారు.
ఉదయం 11.30 గంటలకు పోరూర్ బైపాస్ మెట్రో స్టేషన్ నుంచి పూనమల్లి బైపాస్ స్టేషన్ వరకు ప్రయాణించి తిరిగి రానున్నారు. మధ్యాహ్నం 12.15 గంటలకు చెన్నైలోని జలకంఠేశ్వర ఆలయంలో దర్శనం, పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ఐఐటీ మద్రాస్‌లోని బ్రెయిన్ సెంటర్‌ను సందర్శిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు అభివృద్ధి ప్రాజెక్టుల కార్యక్రమంలో, మధ్యాహ్నం 3 గంటలకు జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయ మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ పాఠశాల స్వర్ణోత్సవాల్లో పాల్గొని ప్రసంగించనున్నారు.
చెన్నై మెట్రో రెండో దశలో భాగంగా సుమారు రూ.4,900 కోట్లతో నిర్మించిన పూనమల్లి--వడపళని మార్గాన్ని ప్రధాని ప్రారంభించనున్నారు. ఇందులో 3.7 కిలోమీటర్ల ప్రత్యేక రెండంతస్తుల నిర్మాణంతోపాటు డ్రైవర్‌లెస్ కార్యకలాపాలకు అనువైన అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థలు ఉన్నాయి. ఈ మార్గం నగర పశ్చిమ శివారు ప్రాంతాలను నగర కేంద్రంతో అనుసంధానించి, ప్రయాణ సమయాన్ని తగ్గించనుంది.
తమిళనాడులో సుమారు రూ.3,700 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఎన్‌హెచ్--744పై 36 కిలోమీటర్ల వడుగపట్టి--తెర్కువెంగనల్లూరు నాలుగు వరుసల రహదారిని, ఎన్‌హెచ్--744ఏపై 30 కిలోమీటర్ల మదురై రింగ్ రోడ్డును ప్రారంభిస్తారు. నాగపట్టణం--తంజావూరు ఎన్‌హెచ్--83 మార్గంలో నాలుగు వరుసల తిరువారూర్ బైపాస్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులు రవాణాను మెరుగుపరచడంతోపాటు పట్టణాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించనున్నాయి.
రూ.750 కోట్లకు పైగా విలువైన రైల్వే మౌలిక వసతుల ప్రాజెక్టులను ప్రారంభించి, జాతికి అంకితం చేయనున్నారు. కారైకాల్--పేరళం రైల్వే లైన్, కోయంబత్తూరు పరిసరాల్లో మూడు రైల్వే ఫ్లైఓవర్లు ఇందులో ఉన్నాయి. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి చేసిన పళని, వేలూరు కంటోన్మెంట్, అంబాసముద్రం, పరమక్కుడి, నామక్కల్ రైల్వే స్టేషన్లను కూడా ప్రారంభించనున్నారు. చెన్నై పోర్టులో సరకు నిల్వ యార్డు, నాలుగు ఎగుమతి--దిగుమతి గోదాములు, ఆధునికీకరించిన క్రూయిజ్ టెర్మినల్, నావికుల క్లబ్‌ను ప్రారంభిస్తారు. వి.ఓ. చిదంబరనార్ పోర్టులో ఎనిమిది అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. కామరాజర్ పోర్టులో కోల్ బెర్త్--3ను ప్రారంభించి, కంటెయినర్ టెర్మినల్ విస్తరణకు సంబంధించిన డ్రెడ్జింగ్ పనులకు శంకుస్థాపన చేస్తారు. చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన మనాలి రిఫైనరీలో సుమారు రూ.1,620 కోట్లతో చేపట్టనున్న గ్రూప్--2, గ్రూప్--3 లూబ్ ఆయిల్ బేస్ స్టాక్స్ ప్రాజెక్టుకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఏటా 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో దేశంలో అత్యుత్తమ నాణ్యతగల లూబ్రికెంట్ల తయారీకి అవసరమైన ముడి పదార్థాలను ఈ ప్రాజెక్టు అందించనుంది.
ఐఐటీ మద్రాస్‌లోని సుధా గోపాలకృష్ణన్ బ్రెయిన్ సెంటర్‌ను ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు. గర్భస్థ దశ నుంచి వృద్ధాప్యం వరకు వివిధ వయసులవారి 100కు పైగా మానవ మెదళ్లను కణస్థాయి స్పష్టతతో త్రిమితీయ అట్లాస్‌లుగా రూపొందించే అంతర్జాతీయ శాస్త్రీయ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. మెదడుకు రక్తప్రసరణ నిలిచిపోవడం వల్ల వచ్చే స్ట్రోక్‌పై పరిశోధనలకు ఉపయోగపడే 'సీ--స్ట్రోక్' అట్లాస్‌ను విడుదల చేయనున్నారు. ఇందులో స్ట్రోక్‌కు గురైన మెదడుకు సంబంధించిన వెయ్యికి పైగా వివరణాత్మక సూక్ష్మదర్శిని విభాగ చిత్రాలు ఉన్నాయి.
పర్యటనలో భాగంగా జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయ స్వర్ణోత్సవాల్లో ప్రధాని పాల్గొననున్నారు. విద్య, క్రమశిక్షణ, సాంస్కృతిక విలువలు, విద్యార్థుల సమగ్ర వికాసానికి ఐదు దశాబ్దాలుగా సంస్థ అందిస్తున్న సేవలను ఈ వేడుకలు గుర్తుచేయనున్నాయి.

## వ్యవసాయంలో ఏఐ వినియోగంపై అంతర్జాతీయ సమావేశం రైతు కేంద్రిత పరిష్కారాలు, బాధ్యతాయుత సాంకేతిక వినియోగంపై చర్చ




**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
వ్యవసాయ--ఆహార వ్యవస్థల్లో కృత్రిమ మేధ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) సాంకేతికతలను బాధ్యతాయుతంగా, సమర్థంగా వినియోగించడంపై ఐక్యరాజ్యసమితి గ్లోబల్ ఇనిషియేటివ్ ఆన్ ఏఐ ఫర్ అగ్రి--ఫుడ్ సిస్టమ్స్ (జీఐ--ఏఐ4ఎఫ్ఎస్) రెండో సమావేశం న్యూ ఢిల్లీలో జరిగింది. ఇండియా మొబైల్ కాంగ్రెస్--2026 సందర్భంగా కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖలోని టెలికమ్యూనికేషన్స్ విభాగానికి చెందిన టెలికమ్యూనికేషన్ ఇంజినీరింగ్ సెంటర్ (టీఈసీ), భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) సంయుక్తంగా ఈ సమావేశాన్ని నిర్వహించాయి. అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయూ) సమన్వయంతో, ఐక్యరాజ్యసమితి ఆహార--వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ), అంతర్జాతీయ వ్యవసాయ అభివృద్ధి నిధి (ఐఎఫ్ఏడీ), ప్రపంచ ఆహార కార్యక్రమం (డబ్ల్యూఎఫ్‌పీ) సహకారంతో ఈ కార్యక్రమం కొనసాగుతోంది.
సమావేశంలో సుమారు 70 మంది ప్రతినిధులు ప్రత్యక్షంగా, మరో 25 మంది ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. అంతర్జాతీయ సంస్థలు, ప్రభుత్వ శాఖలు, వ్యవసాయ పరిశోధనా సంస్థలు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రమాణాల రూపకల్పన సంస్థల ప్రతినిధులు వ్యవసాయ--ఆహార వ్యవస్థల్లో ఏఐ, ఐఓటీ వినియోగంపై అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించే అంశాలను చర్చించారు. జీఐ--ఏఐ4ఎఫ్ఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ సెబాస్టియన్ బోస్ ప్రారంభ ప్రసంగం చేశారు. ఎఫ్ఏఓ వ్యూహం, ఆవిష్కరణలు, భాగస్వామ్యాల విభాగం సీనియర్ నిపుణుడు కృష్ణన్ పల్లస్సానా, ఐటీయూ టెలికమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిలెల్ జమూసీ, ఐసీఏఆర్ సహజ వనరుల నిర్వహణ విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఏ.కే. నాయక్, టీఈసీ సీనియర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, అధిపతి సయ్యద్ తౌసీఫ్ అబ్బాస్ కీలక ప్రసంగాలు చేశారు. వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచడంలో ఏఐ, ఐఓటీ, డిజిటల్ అనుసంధానం పాత్ర పెరుగుతోందని సమావేశంలో ప్రస్తావించారు. అనుసంధానిత సెన్సర్లు, వాతావరణ కేంద్రాలు, డ్రోన్లు, ఉపగ్రహ వ్యవస్థలు, ఏఐ ఆధారిత విశ్లేషణలను సమన్వయం చేయడం ద్వారా ఖచ్చితత్వ వ్యవసాయానికి తోడ్పాటు అందించవచ్చని పేర్కొన్నారు. వనరుల సమర్థ వినియోగం, పంట వ్యాధులను ముందుగానే గుర్తించడం, రైతులు సమాచార ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం వంటి ప్రయోజనాలపై చర్చించారు. వ్యవసాయ ఉత్పత్తుల మూలం నుంచి వినియోగదారుడికి చేరే వరకు వాటి ప్రయాణాన్ని గుర్తించడం, కోత అనంతర నష్టాలను తగ్గించడం, వ్యవసాయ సరఫరా వ్యవస్థల సామర్థ్యాన్ని పెంచడంలోనూ డిజిటల్ సాంకేతికతలు అవకాశాలను కల్పిస్తున్నాయని వివరించారు. ఈ సమావేశానికి ముందు అక్టోబర్ 8, 9 తేదీల్లో న్యూ ఢిల్లీలోని ఐసీఏఆర్ ప్రాంగణంలో 'వ్యవసాయ--ఆహార వ్యవస్థల కోసం ఏఐ' అంశంపై అంతర్జాతీయ హ్యాకథాన్ నిర్వహించారు. టీఈసీ, ఐసీఏఆర్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పరిశోధకులు, డెవలపర్లు, ఆవిష్కర్తలువ్యవసాయ--ఆహార రంగాల్లో ఎదురవుతున్న వాస్తవ సమస్యలకు ఆచరణాత్మక సాంకేతిక పరిష్కారాలను రూపొందించారు.
హ్యాకథాన్‌లో ఎంపికైన బృందాలు తమ పరిష్కారాలను జీఐ--ఏఐ4ఎఫ్ఎస్ సమావేశంలో ప్రదర్శించాయి. ప్రతికూల పరిస్థితులను తట్టుకునే వ్యవసాయ--ఆహార వ్యవస్థలకోసంరూపొందించినవినూత్నఏఐఅనువర్తనాలను పరిచయం చేశాయి. విజేతల పరిష్కారాలను ప్రదర్శించడంతోపాటు ఉత్తమ ఆవిష్కరణలను గుర్తించారు. పాల్గొన్న బృందాలు, భాగస్వాములు, మార్గదర్శకులు, ఇతర సహకారుల సేవలను గుర్తిస్తూ పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు.
జీఐ--ఏఐ4ఎఫ్ఎస్ పాలన, సంస్థాగత అభివృద్ధిపైనా సమావేశం దృష్టి సారించింది. ప్రతిపాదిత పాలన, సమన్వయ నిర్మాణం, వర్కింగ్ గ్రూపుల చైర్‌పర్సన్లు, కో--చైర్‌పర్సన్లు, సభ్యుల నామినేషన్, ఖరారు అంశాలపై చర్చించారు. వర్కింగ్ గ్రూపుల విధివిధానాలు, ప్రాధాన్య రంగాలు, ప్రారంభ కార్యాచరణలను పరిశీలించారు.
రైతుల అవసరాలను కేంద్రంగా చేసుకున్న విశ్వసనీయమైన, పరస్పరం అనుసంధానమై పనిచేసే ఏఐ పరిష్కారాలను ప్రోత్సహించడంపై సమావేశం ప్రధానంగా దృష్టి పెట్టింది. పాలన, ప్రమాణాల విషయంలో అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడంతోపాటు ఆవిష్కరణలను క్షేత్రస్థాయిలో ఉపయోగపడే పరిష్కారాలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలను చర్చించింది.

## న్యాయవ్యవస్థలో బహుజనులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి సామాజిక న్యాయమే లక్ష్యంగా బీసీ లాయర్స్ అసోసియేషన్ తీర్మానం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:**
న్యాయవ్యవస్థలో బహుజన వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని బీసీ లాయర్స్ అసోసియేషన్ తీర్మానించింది. న్యాయవ్యవస్థలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు బలోపేతం కావాలంటే న్యాయమూర్తుల నియామకాలతో సహా అన్ని కీలక వ్యవస్థల్లో జనాభా నిష్పత్తికి అనుగుణంగా బహుజన న్యాయవాదులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని సదస్సు అభిప్రాయపడింది. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో శనివారం 'ఉన్నత న్యాయవ్యవస్థలో సామాజిక న్యాయం అనే అంశంపై బీసీ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.
అసోసియేషన్ అధ్యక్షుడు తలకొక్కుల రాజు అధ్యక్షతన, కార్యదర్శి పొన్నం దేవరాజ్ గౌడ్ సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని న్యాయవ్యవస్థలో సామాజిక ప్రాతినిధ్యంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.



**న్యాయవ్యవస్థలో సమాన అవకాశాలకు ప్రాధాన్యం**
సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం అందించే వ్యవస్థలోనే అన్ని సామాజిక వర్గాలకు తగిన భాగస్వామ్యం ఉండాలని వక్తలు పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో బహుజన వర్గాల ప్రాతినిధ్యం పెరగడం ద్వారా సామాజిక న్యాయం, సమానత్వం పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. అర్హత కలిగిన బహుజన న్యాయవాదులకు ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

**కొలీజియం వ్యవస్థపై పునరాలోచన అవసరం**
ఉన్నత న్యాయస్థానాల్లో న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించి అమలులో ఉన్న కొలీజియం వ్యవస్థపై పునరాలోచన జరగాలని సదస్సు అభిప్రాయపడింది. నియామకాల ప్రక్రియలో పారదర్శకత, సమాన అవకాశాలు, సామాజిక ప్రాతినిధ్యానికి ప్రాధాన్యం కల్పించే విధానాలను పరిశీలించాలని కోరింది. న్యాయవ్యవస్థలో అన్ని వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించే దిశగా విధానపరమైన మార్పుల కోసం కృషి చేయాలని నిర్ణయించింది.

**బహుజన న్యాయవాదుల చైతన్యానికి కార్యాచరణ**
న్యాయవ్యవస్థలో సామాజిక న్యాయం సాధించేందుకు స్వల్పకాలిక వ్యూహాలు, దీర్ఘకాలిక లక్ష్యాలతో ముందుకు సాగాలని బీసీ లాయర్స్ అసోసియేషన్ నిర్ణయించింది. బహుజన న్యాయవాదుల్లో చైతన్యం పెంపొందించడంతో పాటు, వారి సమస్యలు మరియు ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశాలపై సంఘటితంగా కృషి చేసేందుకు సమగ్రమైన కార్యాచరణ రూపొందించనున్నట్లు ప్రకటించింది. అవసరమైతే తమ డిమాండ్ల సాధన కోసం కార్యాచరణను మరింత విస్తృతం చేస్తామని స్పష్టం చేసింది.

**ప్రముఖుల భాగస్వామ్యం**
ఈ సదస్సులో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, విశ్రాంత ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు, బార్ కౌన్సిల్ సభ్యులు రఘునాథ్, సునీల్ గౌడ్, ముఖిద్, బీసీ మేధావులు పి. వినయ్ కుమార్, నారగోని, బొమ్మగాని ప్రభాకర్, చిక్కుడు ప్రభాకర్, మాస్టర్ జి. రంగయ్య, నల్లమాస కృష్ణ, చామకూర రాజు, కోల జనార్ధన్, మంజుల దేవి తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యంగా ఫలితాల ఆధారిత సీఎస్ఆర్‌కు పిలుపు చట్టబద్ధ బాధ్యతగానే కాకుండా దేశాభివృద్ధికి వ్యూహాత్మక సాధనంగా చూడాలి: అజిత్ సేథ్




**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాల్లో పటిష్ఠమైన పాలన, భాగస్వామ్య సంస్థల సమన్వయం, కొలవగల అభివృద్ధి ఫలితాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న పిలుపుతో మూడో జాతీయ సీఎస్ఆర్ సదస్సు, ప్రదర్శన--2026 ముగిసింది. కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసీఏ) న్యూ ఢిల్లీలోని ది అశోక్‌లో ఈ రెండు రోజుల సదస్సును నిర్వహించింది. ఐఐసీఏ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ ఆధ్వర్యంలో 'వికసిత్ భారత్ కోసం సీఎస్ఆర్ స్ఫూర్తిని పునర్నిర్వచించడం: నిబంధనల అనుసరణ నుంచి నిబద్ధత వైపు' అనే ఇతివృత్తంతో సదస్సు జరిగింది. ముగింపు సమావేశంలో కేంద్ర ప్రభుత్వ మాజీ కేబినెట్ కార్యదర్శి అజిత్ సేథ్, ఐఐసీఏ డైరెక్టర్ జనరల్, సీఈఓ జ్ఞానేశ్వర్ కుమార్ సింగ్, స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ అధిపతి ప్రొఫెసర్ గరిమా దధిచ్ పాల్గొన్నారు. ముగింపు ప్రసంగంలో అజిత్ సేథ్ మాట్లాడుతూ, సీఎస్ఆర్ విజయాన్ని ఖర్చు చేసిన నిధుల పరిమాణంతో మాత్రమే అంచనా వేయకూడదన్నారు. ప్రజల జీవితాల్లో, దేశాభివృద్ధిలో ఆ కార్యక్రమాలు తీసుకొచ్చిన మార్పే వాటి విజయానికి ప్రమాణం కావాలని స్పష్టం చేశారు. అభివృద్ధి వ్యయానికి సీఎస్ఆర్ ఒక ముఖ్యమైన వనరుగా ఎదిగిందని పేర్కొన్నారు. సీఎస్ఆర్ బాధ్యతను కంపెనీల బోర్డులకు అప్పగించడం ద్వారా కార్పొరేట్ పాలన, బాధ్యతాయుత వ్యవహారశైలిలో దానిని భాగస్వామ్యం చేశారని వివరించారు. నామమాత్రపు కార్యక్రమాలకు పరిమితం కాకుండా, సమర్థంగా పనిచేస్తున్న ప్రాజెక్టులను విస్తరించాలని సూచించారు. సీఎస్ఆర్ నిధుల వ్యయంలో ప్రాంతీయ అసమానతలను తగ్గించి, తగిన సేవలు అందని జిల్లాలపై మరింత దృష్టి సారించాలన్నారు. సాంకేతికత ద్వారా కార్యక్రమాల సమాచారం, పర్యవేక్షణ, జవాబుదారీతనాన్ని మెరుగుపరచవచ్చని, అయితే క్షేత్రస్థాయి అవగాహనకు, పరిపాలనా విచక్షణకు అది ప్రత్యామ్నాయం కాలేదని పేర్కొన్నారు. కంపెనీలు సీఎస్ఆర్‌ను కేవలం చట్టబద్ధ బాధ్యతగా కాకుండా భారతదేశ అభివృద్ధికి వ్యూహాత్మక సాధనంగా చూడాలని అజిత్ సేథ్ పిలుపునిచ్చారు. భాగస్వాముల మధ్య సమన్వయం, సమ్మిళిత--సుస్థిర ఫలితాలపై నిరంతర దృష్టి వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనకు తోడ్పడతాయని తెలిపారు.
అనంతరం ఆయన 'సీఎస్ఆర్ ఉత్తమ పద్ధతుల సంకలనం--2025'ను విడుదల చేశారు. ఎన్‌సీసీఎస్ఆర్--2025లో ప్రదర్శనకారులు పరిచయం చేసిన విధానాలను ఈ సంకలనంలో పొందుపరిచారు. అమలు అనుభవాలను నమోదు చేసి, ఇతర ప్రాంతాల్లోనూ అనుసరించగల సీఎస్ఆర్ పద్ధతులను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడం దీని ఉద్దేశం. ఐఐసీఏ డైరెక్టర్ జనరల్, సీఈఓ జ్ఞానేశ్వర్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, దేశంలోని సీఎస్ఆర్ వ్యవస్థ విస్తృతి, పరిణతిని సదస్సు చర్చలు ప్రతిబింబించాయన్నారు. కంపెనీల బోర్డుల పాలన, రంగాలవారీ సీఎస్ఆర్ విధానాలు, సాంకేతికత, కృత్రిమ మేధ, సీఎస్ఆర్ ఎక్స్ఛేంజ్ ద్వారా సమన్వయం, మహిళల ఆర్థిక సాధికారత, ప్రాంతాలవారీ నిధుల పంపిణీ, నైపుణ్యాలు, ఉపాధి, సామాజిక ఫలితాల అంచనా వంటి అంశాలను పరిశీలించినట్లు తెలిపారు.
ప్రొఫెసర్ గరిమా దధిచ్ సదస్సులో వెల్లడైన ప్రధాన ఫలితాలను వివరించారు. పాల్గొన్న మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ--ప్రైవేటు సంస్థలు, అంతర్జాతీయ సంస్థలు, విద్యాసంస్థలు, పౌర సమాజ సంస్థలు, ప్రదర్శనకారులు, ప్రతినిధుల సహకారాన్ని అభినందించారు.
అంతకుముందు 'ఏఐ, సాంకేతికత ద్వారా సీఎస్ఆర్‌లో పరివర్తన' అంశంపై ఉన్నతస్థాయి ప్యానెల్ చర్చ జరిగింది. సీఎస్ఆర్ కార్యక్రమాల ప్రణాళిక, అమలు, పర్యవేక్షణ, ఫలితాల అంచనాలో కృత్రిమ మేధ, డిజిటల్ సాధనాలు, సమాచార వ్యవస్థల వినియోగాన్ని పరిశీలించారు. సాంకేతికతను అభివృద్ధి లక్ష్యాలు, జవాబుదారీతనం, కొలవగల సామాజిక ఫలితాలతో అనుసంధానించాలని చర్చించారు.
ఈ ప్యానెల్‌లో ఎస్‌బీఐ ఫౌండేషన్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ ఫౌండేషన్, ఇండిగో, గివ్, అమృత విశ్వవిద్యాపీఠం ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంలో జాతీయ సీఎస్ఆర్ ప్రదర్శన--2024లో ప్రదర్శించిన ఉత్తమ కార్యక్రమాల సంకలనాన్ని కూడా విడుదల చేశారు. సమర్థమైన విధానాల ప్రచారం, సంస్థాగత అభ్యసనం, ఇతర ప్రాంతాల్లో వాటి అమలుకు తోడ్పడేలా ఈ సంకలనాన్ని రూపొందించారు.

## భారత ఆవిష్కరణలను వాణిజ్య ఉత్పత్తులుగా మార్చేందుకు పరిశ్రమలు ముందుకు రావాలి 2047 లక్ష్యాల సాధనకు ప్రభుత్వ--ప్రైవేటు భాగస్వామ్యం కీలకం: డాక్టర్ జితేంద్ర సింగ్

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
శాస్త్రీయ పరిశోధనలను వాణిజ్యపరంగా ఉపయోగపడే ఉత్పత్తులు, వ్యాపారాలుగా మార్చేందుకు పరిశ్రమలు మరింత చురుకుగా ముందుకు రావాలని కేంద్ర శాస్త్ర, సాంకేతిక, భూ విజ్ఞాన శాఖల సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ పిలుపునిచ్చారు. 2047 జాతీయ లక్ష్యాలను సాధించేందుకు, వ్యూహాత్మక రంగాల్లో దేశ స్వతంత్ర సామర్థ్యాన్ని బలోపేతం చేసేందుకు ఆవిష్కరణలను వేగవంతం చేసి, సాంకేతిక సామర్థ్యాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.
న్యూ ఢిల్లీలో శనివారం జరిగిన పీహెచ్‌డీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (పీహెచ్‌డీసీసీఐ) 121వ వార్షిక సమావేశంలో ఆయన ప్రసంగించారు. భారత వృద్ధి, ఆవిష్కరణల ప్రాధాన్యాలపై చర్చించేందుకు పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, ఇతర భాగస్వాములు ఈ సమావేశంలో పాల్గొన్నారు.
ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, స్టార్టప్‌లు కలిసి పనిచేయాలని మంత్రి సూచించారు. శాస్త్రీయ సామర్థ్యాలను స్వదేశీ సాంకేతికతలుగా, వాణిజ్యపరంగా నిలదొక్కుకునే వ్యాపారాలుగా, ప్రపంచస్థాయిలో పోటీపడగల పరిష్కారాలుగా మార్చాలని పేర్కొన్నారు.
ఇతర దేశాల్లో అభివృద్ధి చేసిన సాంకేతికతలను వినియోగించుకునే దశను దాటి, ప్రపంచ అవసరాలకు ఉపయోగపడే స్వదేశీ పరిష్కారాలను రూపొందించే దిశగా భారత్ ముందుకు సాగాలన్నారు. విధాన సంస్కరణల అనంతరం అంతరిక్ష రంగం విస్తరించడం, వ్యూహాత్మక సాంకేతిక రంగాల్లో ప్రైవేటు భాగస్వామ్యం పెరగడం ఇందుకు ఉదాహరణలని చెప్పారు. అనుకూల విధానాలు, పారిశ్రామిక చొరవ శాస్త్రీయ సామర్థ్యాలకు తోడైతే కొత్త అవకాశాలు ఏర్పడతాయన్నారు.
జాతీయ క్వాంటం మిషన్ పురోగతిని ప్రస్తావిస్తూ, ఎనిమిదేళ్లలో 2,000 కిలోమీటర్ల మేర క్వాంటం భద్రతతో కూడిన సమాచార ప్రసార వ్యవస్థను సాధించాలని లక్ష్యంగా పెట్టుకోగా, మూడేళ్లలోనే 1,000 కిలోమీటర్ల మైలురాయిని చేరుకున్నట్లు తెలిపారు. క్వాంటం కమ్యూనికేషన్‌కు వ్యూహాత్మకంగా, భద్రతాపరంగా ఎంతో ప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతిక రంగాల్లో దేశీయ సామర్థ్యాలను అభివృద్ధి చేయాలన్నారు.
భారత జీవ ఆర్థిక వ్యవస్థ 2014లో సుమారు 10 బిలియన్ అమెరికన్ డాలర్ల స్థాయి నుంచి ప్రస్తుతం దాదాపు 196 బిలియన్ డాలర్లకు పెరిగిందని మంత్రి తెలిపారు. 2030 నాటికి దీనిని 300 బిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. బయోటెక్నాలజీ స్టార్టప్‌ల విస్తరణ జీవశాస్త్రాలు, అధునాతన పరిశోధనల్లో ఏర్పడుతున్న అవకాశాలకు నిదర్శనమన్నారు. శాస్త్రీయ ఆవిష్కరణలు కొత్త వ్యాపారాలను సృష్టించడంతోపాటు దేశీయ సామర్థ్యాలను, ఆర్థిక విలువను పెంచగలవని వివరించారు.
పరిశోధనా ప్రాజెక్టుల ప్రారంభ దశ నుంచే పరిశ్రమల భాగస్వామ్యం ఉండాలని జితేంద్ర సింగ్ సూచించారు. దీనివల్ల శాస్త్రవేత్తలు మార్కెట్ అవసరాలను అర్థం చేసుకుని, సాంకేతిక అవసరాలను గుర్తించి, వాణిజ్య వినియోగానికి స్పష్టమైన మార్గం ఉన్న పరిష్కారాలను రూపొందించగలరన్నారు. పరిశోధకులను వ్యాపార సంస్థలతో అనుసంధానించడం, పెట్టుబడులకు తోడ్పడటం, భాగస్వామ్యాలను నిర్మించడంలో పీహెచ్‌డీసీసీఐ వంటి పారిశ్రామిక సంఘాలు కీలక పాత్ర పోషించగలవని చెప్పారు. ప్రయోగశాలల్లోని ఆవిష్కరణలను నమూనాలుగా, అనంతరం మార్కెట్‌కు సిద్ధమైన ఉత్పత్తులుగా మార్చేందుకు ఈ సహకారం అవసరమన్నారు.
ప్రభుత్వ పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల (ఆర్‌డీఐ) కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, శాస్త్రీయ పరిశోధన ఫలితాలను వాణిజ్య వినియోగంలోకి వేగంగా తీసుకురావడానికి ప్రైవేటు రంగం పరిశోధన--అభివృద్ధిలో మరింత భాగస్వామ్యం కావాలన్నారు. శాస్త్రీయ ప్రతిభ సుస్థిర వ్యాపారాలకు, అంతర్జాతీయంగా పోటీపడగల ఉత్పత్తులకు దారితీసే వ్యవస్థను నిర్మించాలని పరిశ్రమలను కోరారు.
కృత్రిమ మేధ, డేటా మౌలిక సదుపాయాలు, అధునాతన తయారీ రంగాల్లో భారత లక్ష్యాల సాధనకు స్వదేశీ సాంకేతికతలు, నమ్మకమైన ఇంధన సరఫరా కీలకమని మంత్రి పేర్కొన్నారు. వ్యూహాత్మక, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో దేశీయ సామర్థ్యాలతోపాటు పరిశ్రమలు, శాస్త్రీయ సంస్థల మధ్య బలమైన సహకారం సాంకేతిక స్వావలంబనకు అవసరమన్నారు.
కొత్త ఆలోచనలు, వేగవంతమైన అమలు, విజయవంతమైన ఆవిష్కరణలను విస్తరించే సామర్థ్యంపైనే భారత్ తదుపరి పురోగతి ఆధారపడి ఉంటుందని జితేంద్ర సింగ్ తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, స్టార్టప్‌ల మధ్య పటిష్ఠ భాగస్వామ్యాలు ఆవిష్కరణల వాణిజ్యీకరణను

# టిపిటిఎఫ్ ( తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్) దంతాలపల్లి మండల శాఖ నూతన కమిటి ఎన్నిక.





**మహబూబాబాద్ జిల్లా. (ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ దంతాలపల్లి మండల శాఖ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కార్యదర్శి తాళ్లూరి రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం పిఆర్సి కమిటీ రిపోర్టును వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కమిటీ కాలపరిమితి దాటిన ప్రభుత్వం కాల యాపన చేస్తున్నదనివిమర్శించారు.జిల్లా కార్యదర్శి తాళ్లూరి రవీందర్మాట్లాడుతఉద్యోగులు,పెన్షనర్ల బకాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు .అనంతరం సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి సహాయఎన్నికలఅధికారిగాతండప్రభాకర్, ఎన్నికలపరిశీలకులుగాకొండంజనార్ధన్హాజరైఎన్నికనిర్వహించారు .మండల అధ్యక్షులుగా చింతల సురేష్ , మండల ప్రధాన కార్యదర్శిగా జి సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డి నగేష్, పి పావని, కార్యదర్శులుగా డి రవీంద్ర చారి, జి రమేష్, తమ్మి రమేష్,జిల్లాకౌన్సిలర్స్ కే. పద్మావతి, కే రామయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా జాలిగా మాధవి ,సభ్యులుగా బానోతు విజయ్, ఏ ప్రియాంక అకాడమిక్ సెల్కన్వీనర్ కూరపాటి ఆంజనేయులు ,సభ్యులు జి నాగమణి, జీవోల కమిటీ కన్వీనర్ గా కీర్తి స్వప్న ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పి విష్ణువర్ధన్ రెడ్డి, తండ ప్రభాకర్, కే .జనార్ధన్ పరిశీలకులు ప్రకటించారు.

# రేచపల్లిలో సారంగాపూర్ ప్రీమియర్ లీగ్ సీజన్4 ప్రారంభం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్






**జగిత్యాల జిల్లా (ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:**
జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో సారంగాపూర్ ప్రీమియర్ లీగ్ (స్పీల్ ) సీజన్4 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని,వారితోకరచాలనంచేసి అభినందించారు. అనంతరం టాస్ వేసి క్రికెట్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ..యువతశారీరకంగా, మానసికంగా దృఢంగాఉండేందుకుక్రీడలుఎంతోదోహదపడతా యని అన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, స్నేహభావం, ఆరోగ్యకరమైన పోటీ తత్వం పెంపొందుతాయని పేర్కొన్నారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు.
సీజన్4 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభంతో రేచపల్లి గ్రామంలో క్రీడా సందడి నెలకొంది. ఈ పోటీల్లో వివిధజట్లుపాల్గొనితమప్రతిభనుప్రదర్శించనున్నా యి.గ్రామీణప్రాంతాల్లోక్రీడలనుప్రోత్సహించేందు కుఇలాంటిటోర్నమెంట్లుదోహదపడతాయనిక్రీడాభి మానులుఅభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, రేచపల్లి గ్రామ సర్పంచ్ బాస మహేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సురేందర్, సర్పంచులు మ్యాకల శేఖర్, అరుణశేఖర్,మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, నాయకులు తిరుపతి రెడ్డి, టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగాలి ఎమ్మెల్యే బోడే ప్రసాద్..



**కృష్ణాజిల్లా (ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:**
ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగాలి ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ...14.28 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ పత్రాల పంపిణీ కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు
**శ్రీ వీరంకి గురుమూర్తి**
పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన వైద్య చికిత్సల భారం తగ్గించేందుకు పెనమలూరు ఎమ్మెల్యే **శ్రీ బోడే ప్రసాద్** ప్రత్యేక చొరవ చూపించారు,పెనమలూరు నియోజకవర్గ కార్యాలయంలోఆయనఆధ్వర్యంలోనియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 8 మంది లబ్ధిదారులకు మొత్తం 14,28,000 విలువైన ముఖ్యమంత్రిసహాయనిధి( సీఎంఆర్ఎఫ్) ఎల్ఓసీ పత్రాలను కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు
**శ్రీ వీరంకి గురుమూర్తి** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అందజేశారు...ఆరోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకుఈసహాయం ఎంతో ఊరటనివ్వనుంది,ప్రజల అవసరాలను గుర్తించి, వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి అందేలా కృషి చేస్తూ,అర్హులైన బాధిత కుటుంబాలకు అండగా నిలవడంలో
**ఎమ్మెల్యే బోడే ప్రసాద్ చొరవ తీసుకుంటున్నారు.**
ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత.. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అవసరమైన సమయంలో బాధిత కుటుంబాలకు సహాయం అందించడంపై
**ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.**
ప్రజల సేవే మా లక్ష్యం ప్రజా సమస్యల పరిష్కారమే మా బాధ్యత. ఈ కార్యక్రమములో అనుమోలు ప్రభాకర్ కోయ ఆనంద ప్రసాద్ షేక్ బాలాజీ అంగరేకులు మురళి మాబు సుభాని పాదాల ప్రభాకర్ విక్రమ్ బొంగరాల అబ్రహం పాల్గొన్నారు

# బీసీలకు 34శాతం రిజర్వేషన్ తో స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది

**- బీసీల రిజర్వేషన్ల సాధన కోసం సుప్రీంకోర్టు కి వెళ్ళాము న్యాయ పోరాటం చేసము**
**- బీసీలను అణగదొక్కేందుకు జగన్ కుట్రలు**
**- ఐదేళ్లు బీసీలను అణగదొక్కిన వైసీపీ గొడ్డలి పార్టీ జగన్ కు బీసీల అభ్యునత గురించి మాట్లాడే హక్కే లేదు**
**- ఏపీ గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శౌంఠి శివరామ ప్రసాద్ గౌడ్ ధ్వజం**

**కృష్ణాజిల్లా (ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:**




**తాడిగడప మున్సిపాలిటీ యనమలకుదురు :-** తెలుగుదేశం పార్టీ పరంగా బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతకు కట్టుబడి ఉన్నామని ఏపీ గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శౌంఠి శివరామ ప్రసాద్ గౌడ్ స్పష్టం చేశారు. యనమలకుదురు లో మీడియా సమావేశం పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... “తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే ఆంధ్రప్రదేశ్‌లో ఒక నవశకానికి నాంది పడింది. జనాభాలో నూటికి 50% శాతానికి పైగా ఉన్న బీసీ సోదరులు దశాబ్దాలుగా అన్ని రంగాల్లో వెనుకబడి, రాజకీయ అవకాశాలకు దూరమై అణచివేతకు గురయ్యారు. వారి కష్టాలను, ఆవేదనను ప్రత్యక్షంగా చూసిన మహానుభావుడు మన స్వర్గీయ నందమూరి తారక రామారావు . బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే ఆనాటి రాజకీయ వ్యవస్థను బద్దలు కొట్టి, బీసీలను సమాజంలో జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆనాడు బీసీలకు నిజమైన రాజ్యాధికారాన్ని కట్టబెట్టిన ఘనత ఎన్టీఆర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20% శాతం రిజర్వేషన్లు కల్పించి, రాజకీయాల్లో ఒక విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టారు“ అని తెలిపారు.

**బీసీ బాంధవుడు చంద్రన్న**

“చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత 20% శాతం రిజర్వేషన్లను 34% శాతానికి తీసుకొచ్చారు. బీసీలందరూ చదువుకోవాలని తలచి చదువు ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని నమ్మి విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులకి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా కిలోమీటర్‌కు ఒక ఎలిమెంటరీ పాఠశాల ఇచ్చారు. మూడు కిలోమీటర్లకు ఒక యూపీ పాఠశాల, ఐదు కిలోమీటర్లకు ఒక జిల్లా పరిషత్ స్కూల్ ప్రతి నియోజకవర్గంలో ఒక ఐటీఐ తీసుకొచ్చారు. డివిజన్ స్థాయిలో ఒక ఇంజనీరింగ్ కాలేజ్, పాలిటెక్నిక్ కాలేజ్ తీసుకొచ్చారు. జిల్లా స్థాయిలో ఒక మెడికల్ కాలేజ్ తీసుకొచ్చారు. విదేశీ విద్య పథకంతో ఎందరో బీసీ విద్యార్థులను విదేశాలకు పంపించారు. ఆదరణ-1, ఆదరణ-2 పథకాలతో కల వృత్తులకు తోడుగా నిలబడ్డారు“ అని గుర్తు చేశారు.

**బీసీల రాజ్యాధికారాన్ని హరించిన ఘనత వైసీపీదే.**

“వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీల పొట్ట కొట్టింది. బీసీలకు ఉన్న 34% శాతం రిజర్వేషన్లను 24% శాతానికి కుదించి 10% శాతం తగ్గించడం వలన బీసీ బిడ్డలకు న్యాయపరంగా దక్కాల్సిన 16,800 బీసీలకు మందికి స్థానిక సంస్థల్లో ప్రతినిధ్యం లేకుండా గొడ్డలి పార్టీ నాయకులు అన్యాయం చేశారు. ఇప్పుడు బీసీలకు తెలుగుదేశం పార్టీ రాజకీయంగా అండగా నిలబడాలని 34 % శాతం రిజర్వేషన్ కల్పిస్తే వాటిని అడ్డుకునేందుకు కోర్టులో వైసీపీ నాయకుల చేత పిటిషన్ వేయించారు. బీసీల రాజ్యాధికారాన్ని హరించిన ఘనత వైసీపీదే. అధికారంలో ఉన్నన్నాళ్లు బీసీలను అనగా తొక్కాలని ప్రయత్నించిన వ్యక్తి జగన్ రెడ్డి. సుమారు రూ.75వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి బడుగు బలహీన వర్గాల పొట్ట కొట్టింది. అధికారం అడ్డంపెట్టుకొని 300 మందికి పైగా బీసీ వ్యక్తులను దారుణంగా హతమార్చారు. ప్రశ్నించిన బీసీ నాయకులను జైలపాలు చేశారు. వైసీపీ కుటుంబమే బీసీ సమాధిపై ఎదిగింది. ఆనాడు జగన్ తాతయ్య రాజారెడ్డి జింకా వెంకట నరసయ్య అనే బీసీ వ్యక్తిని హత్య చేసి బైరటీస్ గనులను స్వాధీనం చేసుకున్నారు“ అని వివరించారు.

తెలుగుదేశం పార్టీ బీసీలకు 34 % శాతం స్థానిక సంస్థల్లో సీట్లు ఇచ్చి బీసీలను చట్టసభల్లో కి పంపిస్తాం “కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు 34 % శాతం రిజర్వేషన్లు పునరుద్ధరించాలనే పట్టుదలతో పనిచేస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , కూటమి ప్రభుత్వం ఈ విషయంలో చాలా స్పష్టంగా ఉన్నారు. దీనిపై క్యాబినెట్‌లోనూ, శాసనసభలోనూ తీర్మానాలు చేసి, జీవోలు కూడా విడుదల చేశాం. ఇటీవల హైకోర్టులో ఇబ్బంది ఎదురైనప్పటికీ, మేము వెనక్కి తగ్గలేదు. సుప్రీంకోర్టుకు వెళ్ళాము అక్కడ కోట్టి వేయడం జరిగింది అయినా కూడా తెలుగుదేశం పార్టీ బీసీల కోసం పార్టీపరంగా 34 % శాతం రిజర్వేషన్ ఈచ్చి చంద్రబాబు నాయకత్వంలో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహిస్తాం. బీసీల హక్కుల పరిరక్షణకు, వారి ఆత్మగౌరవానికి తెలుగుదేశం పార్టీ ఈ ప్రభుత్వం నూటికి నూరు శాతం కట్టుబడి ఉంది“ అని .శౌంఠి శివరామ ప్రసాద్ గౌడ్ అన్నారు

# మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డిలకు 50 కార్లతో ఘన స్వాగతం పలికిన బి ఆర్ ఎస్ నాయకులు.



**మహబూబాబాద్ జిల్లా. (ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:**
జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ జిల్లా శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా ఏర్పాటు చేసినందుకు, తొర్రూర్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయుటకు కృషి చేసినందుకు ఇద్దరిని ఘనంగా సన్మానించిన మాజీ జడ్పీటీసీ మంగలపెల్లి శ్రీనివాస్.
అనంతరం మహబూబాబాద్ జిల్లా ఏర్పడి దశాబ్ద కాలం పూర్తయిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి, జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా మహబూబాబాద్ జిల్లాను ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) చిత్రపటానికి పాలాభిషేకం చేసి, జిల్లా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఏర్పాటు ద్వారా పరిపాలన ప్రజలకు మరింత చేరువైందని, స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగేందుకు జిల్లాల ఏర్పాటు దోహదపడిందని నాయకులు పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా ప్రగతి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపీపీ టి సి అంజయ్య తొర్రూరు టౌన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, పార్టీ సెక్రటరీ నల్లమాస ప్రమోద్, మాజీ కో- ఆప్షన్ మెంబర్ అంకుసు, కాలునాయక్, రాగి జగదేశ్వర చారి, పేర్ల జంప, కుర్ర శ్రీనివాస్, జైసింగ్, కర్నె నాగరాజ్, కాలు నాయక్ రాయిశెట్టి వెంకన్న నల్లమాస సంపత్, మాజీ సర్పంచ్ , ఎంపీటీసీలు సోషల్ మీడియా, యూత్ నాయకులు,పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఎన్. జయరాం నాయక్‌కు ఘన సన్మానం



**వనపర్తి జిల్లా (ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:**
రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఎన్.జయరాం నాయక్ కు ఘన సన్మానం..
గిరిజన సేవా సంఘం, గిరిజన ఉద్యోగుల సంఘం, విద్యార్థి సంఘాల నాయకుల అభినందనలు తెలియజేశారు.
తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఎన్. జయరాం నాయక్ ని గిరిజన సేవా సంఘం, అధ్యక్షులు చంద్రు నాయక్ గిరిజన ఉద్యోగుల సంఘం, అధ్యక్షుడు శంకర్ నాయక్ విద్యార్థి సంఘాల నాయకులు శివ నాయక్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ, జయరాం నాయక్ రెండు కీలక బాధ్యతలను చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, గిరిజన సమాజ అభ్యున్నతికి తన వంతు సహకారం అందించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని కోరుకుంటూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతృ నాయక్ సూర్య నాయక్ అర్జున్ నాయక్

# దసరా సందర్భంగా నాటుసారాపై ఎక్సైజ్ శాఖ స్పెషల్ డ్రైవ్



**మహబూబాబాద్ జిల్లా. (ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:**
దసరా పండుగ సందర్భంగా నాటుసారా నిర్మూలనకు ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. డోర్నకల్ మండలంలోని తెల్లబండ తండా, రామకుంట తండా, టేకుల తండా, మహబూబాబాద్ మండలంలోని బోడగుట్ట తండాల్లో చేపట్టిన దాడుల్లో ఐదుగురు నాటుసారాతో పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి 16 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకోగా, 450 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. మొత్తం ఏడు కేసులు నమోదు చేసినట్లు మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ తెలిపారు. నాటుసారా తయారు చేసినా, విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు శ్రీనివాస్, రాజేందర్, వెంకటేష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# పుంగనూరులో ముందస్తుగా పోలింగ్ కేంద్రాల తనిఖీ




**అన్నమయ్య జిల్లా (ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:**
పుంగనూరు పట్టణంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తుగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు పుంగనూరు అర్బన్ సీఐ సుబ్బారాయుడు, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి కలిసి శనివారం పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా ఓటు వేసేందుకు వీలుగా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సుబ్బరాయుడు హెచ్చరించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని సీఐ సుబ్బరాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అన్సర్ బాషా, టిపిఎస్ జగదీష్, పోలీసు మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆలూరులో కాంగ్రెస్ పార్టీ నిరసన సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్



**( కర్నూలు జిల్లా ఇన్చార్జ్) (ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:**
ఆలూరుఎన్నికల కమిషన్ జవాబుదారీతనాన్ని నిర్ధారించాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న ఇండియా కూటమి నేతలను అడ్డుకోవడంతోపాటు వారిపై పోలీసులు బలప్రయోగం చేయడాన్ని ఖండిస్తూ ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆపార్టీ ఆలూరు మండల అధ్యక్షులు పూల రామాంజనేయులు మాట్లాడుతూ .కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమికి చెందిన సీనియర్ నాయకుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించడం, లాఠీఛార్జ్ చేయడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన తెలిపే హక్కును కాలరాయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ వ్యవహారాల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ విషయంలో జోక్యం చేసుకుని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ లక్ష్మన్న నాయకు లు గోవిందు, జిల్లా ప్రధాన కార్యదర్శి కేపీ రహీమ్ బాషా, హత్తిబెలగల్ ఖాదర్, మలప్ప పాల్గొన్నారు.

# బస్టాండులో వ్యాపారాల జోరు.. ప్రయాణికులకు నరకం

(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:

**- నాలుగు దశాబ్దాలైనా మారని వనపర్తి బస్టాండ్ తీరు**

**- పండుగ వేళ బస్సుల కోసం పడిగాపులు.. పట్టించుకోని అధికారులు**

**- అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు ఆగ్రహం...**



బస్టాండులో వ్యాపారాలకు ఇచ్చే ప్రాధాన్యం ప్రయాణికుల సౌకర్యాలకు ఏదీ? ఆదాయం మీద ఉన్న శ్రద్ధ.. ప్రయాణికుల ఇబ్బందులపై ఎందుకు లేదు? నాలుగు దశాబ్దాలు గడిచినా వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ రూపురేఖలు మారకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. దసరా పండుగ వేళ సొంతూళ్లకు వెళ్లాల్సిన ప్రయాణికులు బస్సుల కోసం గంటల తరబడి పడిగాపులు కాస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు పడుతున్న అవస్థలు చూసి చలించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు శనివారం బస్టాండ్ పరిసరాలను పరిశీలించి అధికారుల తీరుపై మండిపడ్డారు.

**బస్సుల్లేవు.. సౌకర్యాల్లేవు**

జిల్లా కేంద్రం నుంచి నిర్ణీత సమయానికి బస్సులు నడపలేని దుస్థితి నెలకొందని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డిపోలో సరిపడా బస్సులు లేక ప్రైవేట్ బస్సులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. పండుగ సమయంలో ప్రయాణికుల రద్దీకిఅనుగుణంగాబస్సులుఏర్పాటుచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బస్సుల నిర్వహణలో లోపాలు, ప్రమాదాలపై అధికారులు దృష్టి సారించి ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని డిమాండ్ చేశారు.

**చెత్త కుప్పల మధ్య ప్రయాణమా?**

బస్టాండ్పరిసరాలుచెత్తాచెదారంతో నిండిపోయినా శుభ్రతపై అధికారులకు పట్టింపు లేకపోవడం దారుణమనిసతీష్యాదవ్ విమర్శించారు. అపరిశుభ్రవాతావరణంప్రయాణకుల ఆరోగ్యానికి ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బస్టాండ్నుపరిశుభ్రంగా ఉంచడంతోపాటు తాగునీరు,కూర్చునేవ సతితదితర మౌలికసదుపాయాలను మెరుగుపర చాలని కోరారు.

**40 ఏళ్లుగా అభివృద్ధి ఏదీ?**

గతంలో రాజా రామేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే జయరాములు హయాంలో ఏర్పాటు చేసిన బస్టాండ్ దశాబ్దాలు గడిచినా ఆధునికీకరణకు నోచుకోకపోవడంపై ఆయన నిలదీశారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన బస్టాండ్కే ఈ దుస్థితి ఉంటే ప్రయాణికుల సమస్యలను అధికారులు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. బస్టాండ్ అభివృద్ధిపై ఆర్టీసీఅధికారులు, జిల్లా యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రయాణికుల సమస్యలపై అఖిలపక్షఐక్యవేదికపోరాటాన్నిఉధృతంచేస్తుంద నిహెచ్చరించారు.

ఈకార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకుడు కొత్తగొల్ల శంకర్, బీజేపీ నాయకులు రవి, రామస్వామి, తిరుపతి నాయక్, శివకుమార్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి విడుదలతో వైసీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు!

(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:

ఆలూరు శాసనసభ్యులు విరుపాక్షి విడుదల కావడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన నాయకుడికి ఘన స్వాగతం పలుకుతూ, ఆనందోత్సాహాలతోసంబరాలుజరుపుకుంటున్నారు పార్టీ శ్రేణుల కోలాహలంతో ఆలూరు ప్రాంతంలో సందడి నెలకొంది. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి ఆలూరు లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి, శ్రీ శ్రీ వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై అక్రమంగా కేసులు బనాయించారు అయితే న్యాయం ఎప్పటికైనా గెలుస్తుంది. ఎవరో చెప్పిన మాటలు విని మోసపోయిన వారు మాటలకు మాయలో పడి నాపై అక్రమ కేసులు పనించారు శ్రీమతివైకుంఠం జ్యోతి నా సోదరులాంటిది అలాంటి ఆమెకు వారి వెనక ఉండు చిల్లర నాయకులు లేనిపోని మాటలు చెప్పి విసిగొలిపి మా మధ్య వివాదాలు సృష్టించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జున, మొలగవల్లి చిన్నఈరన్న, మాజీ వైస్ ఎంపీపీ శ్రీరాములు, మొ లగవల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్ద రంగన్న, అరికెర వెంకటేశ్వర్లు, మరకట్టు యల్లప్ప, సోమశేఖర్, వీరభద్రి, అరే రామ తిక్కన్న, నెట్టప్ప, నాగప్ప, ఆదిల్ భాష, నరసప్ప, శంకర్, కురువల్లి శివ, హనుమంతప్ప, మల్లయ్య, భాస్కర్, పాండు, రామలింగ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి:-ప్రజా సంఘాల నాయకులు





(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:

భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, ఎన్నికల వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలని, ఎస్ఐఆర్ ను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఏ.రాజశేఖర్, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి.స్వామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి టి.వెంకటేశ్వరరావు లు అన్నారు.

జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని పాములపాడు మండలంలోని, లింగాల గ్రామంలో దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.రాజశేఖర్, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి.స్వామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి టి.వెంకటేశ్వరరావు, తదితరులు మాట్లాడుతూ భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ బిజెపి కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించి ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాల వల్ల 13 కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయారని అన్నారు. ఇ భారత రాజ్యాంగం ఎన్నికల కమిషన్ కు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చింది దాని విధి విధానాలను రూపొందించింది పాలక పార్టీలు అన్ని వ్యవస్థలను తమ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నట్లే ఎన్నికల వ్యవస్థను కూడా అనేక సందర్భాల్లో దుర్వినియోగంచేశారనివిమర్శించారు.

స్వతంత్రంగా వివరించాల్సిన ఎన్నికల కమిషన్ సర్ పేరుతో బిజెపి జేబు సమస్తగా మారి అక్రమాలకు పాల్పడడం భారత రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. తక్షణమే భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, ఎన్నికల వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలని, సర్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పీవీ కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించిన డప్పు కళాకారుల తిరుపతి ప్రయాణం.

## గిన్నిస్ వరల్డ్ రికార్డు లక్ష్యంగా 72 గంటల డప్పు ప్రదర్శన మార్కాపురం నుంచి 150 మంది కళాకారులు

(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:

మార్కాపురం: ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సేవా సంకల్ప అభియాన్లో భాగంగా తిరుపతిలో నిర్వహించనున్న 72 గంటల నిర్విరామ డప్పు ప్రదర్శనలో పాల్గొనేందుకు మార్కాపురం జిల్లా నుంచి 150 మంది డప్పు కళాకారులు శనివారం బయలుదేరి వెళ్లారు. మార్కాపురంలోని ఎస్వీకేపీ కళాశాల వద్ద కళాకారుల వాహనాలకు బీజేపీ మార్కాపురం జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించారు.

బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో తిరుపతిలో 2,000 మంది డప్పు కళాకారులతో చేపడుతున్న ఈ భారీ ప్రదర్శన గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం




సాధించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా పీవీ కృష్ణారావు మాట్లాడుతూ.. మార్కాపురం జిల్లా నుంచి 150 మంది కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు. డప్పు కళ మన సంప్రదాయానికి ప్రతీక అని, కళాకారుల ప్రతిభకు ఈ కార్యక్రమం మంచి గుర్తింపునిస్తుందని తెలిపారు. కళాకారులకు బీజేపీ తరఫున అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా ఎస్సీ మోర్చా ఇన్చార్జి దారి వేముల శ్రీనివాస్, బీజేపీ నాయకులు డాక్టర్ కిరణ్, దేవిశెట్టి చంద్రశేఖర్, శాతరాజుపల్లి ప్రవీణ్ తదితర ఎస్సీ మోర్చా నాయకులు, డప్పు కళాకారులు పాల్గొన్నారు.

# అమావాస్య పూజలు అందుకున్న విరుపాక్షి మారెమ్మ





(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:

పుంగనూరు పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో వెలసిన శ్రీ విరూపాక్షి మారెమ్మ అమ్మవారు అమావాస్య సందర్భంగా శనివారం మహాకాళి స్వరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు శ్రీనివాసులు అమ్మవారికి పసుపు, కుంకుమ, పాలు, పెరుగు, తేనె తదితర పవిత్ర ద్రవ్యాలతోపాటువివిధజలాలు,నిమ్మకాయలు,గుమ్మడికాయలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని మహాకాళి స్వరూపంలో ప్రత్యేకంగా అలంకరించి మహా నైవేద్యం సమర్పించారు. అమావాస్య కావడంతో ఉదయం నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి శ్రీ విరూపాక్షి మారెమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మహిళలు ఆలయంలో ప్రత్యేక దీపారాధనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు మురళి, అశోక్, ప్రవీణ్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలను అందించారు

# వెల్దండలో బతుకమ్మ ఘాట్ల ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆదేశం





(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక బతుకమ్మ ఘాట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో, వెల్దండ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఘాట్ల పనులను గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ శనివారం పరిశీలించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని, ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళలు సురక్షితంగా, సౌకర్యవంతంగా బతుకమ్మ వేడుకలు జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. చెరువు కట్ట వద్ద లైటింగ్, శుభ్రత, భద్రతా చర్యలు, మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు.

పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా పండుగ లోపు పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ఆదేశించారు. గ్రామంలోని మహిళా సంఘాలతో సమన్వయం చేసుకుని ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్ వార్డు సభ్యులు గుద్దటి కిష్టల్, గజినీ శ్రీను, ఏర్ల వెంకట్ రెడ్డి, మట్ట మల్లేష్ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎత్తం నరసింహ మృతికి సంతాపం తెలిపిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:

వనపర్తి మండలం చిట్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కురుమూర్తి తండ్రి ఎత్తం నరసింహ మృతి పట్ల మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

నరసింహ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు,సూర్యవంశం గిరి, చిట్యాల రాము,సర్పంచ్ శోభ కృష్ణ,అరుణ్ యాదవ్, దొడ్ల యాది, తప్పెడ అశోక్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి.

**- ఎస్ ఐ ఆర్ ప్రక్రియను రద్దు చేయాలి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. ఆలూరు లో సిఐటియు నిరసన.**

(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:

ఆలూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల నిరసన భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, ఎస్ ఐ ఆర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆలూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల ఉపాధ్యక్షుడు శాకీర్, డివైఎఫ్ఐ ప్రాంతీయ కార్యదర్శి మైన

మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కును పరిరక్షించడం ఎన్నికల సంఘం బాధ్యత అని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన పౌరులు తమ ఓటు హక్కును కోల్పోయే పరిస్థితులు ఏర్పడకుండా ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు ప్రజలు సాధించుకున్న ప్రజాస్వామ్య హక్కు అని, ఆ హక్కును కాపాడేందుకు ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనలను



పరిగణనలోకి తీసుకొని, ఈ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ హక్కులను పరిరక్షించేందుకు విద్యార్థులు, యువత, ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగించేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలని, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఈరన్న, నాయకులు పరమేష్, డివైఎఫ్ఐప్రాంతీయ అధ్యక్షుడు గోవర్ధన్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు చరణ్, ఉదయ్ కుమార్, మహేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు..

(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:

అక్రమంగా ఇసుక నిల్వ చేసిన, అనుమతులు లేకుండా రవాణా చేసిన చర్యలు తప్పవని చిన్న శంకరంపేట ఎస్సై శివానందం హెచ్చరించారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ తో పాటు ఇసుక నీ పట్టుకుని కేసు నమోదు చేసి స్టేషన్ కి తరలించినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చెయ్యడం తో పాటు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తామని స్పష్టం చేశారు.

# బతుకమ్మ వేడుకల్లో బాలికలకు సన్మానం అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమం



(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. బతుకమ్మ వేడుకల్లో మహిళలు, బాలికలు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరే ఈ ప్రత్యేక సందర్భాన్ని బాలికల గౌరవం, విద్య, భద్రత, సాధికారతపై అవగాహన కల్పించేందుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

అక్టోబర్ 11న నిర్వహించే అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా, బేటీ బచావో .బేటీ పడావో (బి బి.బి. పి.)కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో ప్రతిభావంతులైన బాలికలను గుర్తించి సన్మానించే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు.

విద్య, క్రీడలు, కళలు, సాంస్కృతిక రంగాలు, నాయకత్వం తదితర రంగాల్లో ప్రతిభ కనబరిచిన బాలికలను గుర్తించి, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు సంబంధిత శాఖల సమన్వయంతో సన్మాన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

బతుకమ్మ పండుగ ఆడపిల్లల గౌరవానికి వేడుక" అనే సందేశంతో ప్రతి గ్రామంలో బాలికల ప్రతిభను గుర్తించడం, వారి ఆశయాలను ప్రోత్సహించడం, బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం, బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నారు. బాలికలకు సమాన అవకాశాలు కల్పించడం, వారి హక్కులను పరిరక్షించడం, వారు ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా కుటుంబాలు, గ్రామ సమాజం సహకరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

మన ఊరి ఆడపిల్ల మన గౌరవం మన భవిష్యత్తు అనే సందేశంతో బతుకమ్మ సాంస్కృతిక వేడుకలను బాలికల అభివృద్ధి, సాధికారతకు వేదికగా మలచాలని జిల్లా సంక్షేమ అధికారి కోరారు.

# ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానంలో మాలలకు జరుగుతున్న అన్యాయంపై జడ శ్రవణ్ కుమార్‌తో తుళ్ళి బిల్లి అశోక్ బాబు చర్చ



(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:

ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానం అమలు నేపథ్యంలో మాల విద్యార్థులకు కళాశాలల్లో ప్రవేశాలు, మెడికల్ సీట్లు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ఎదురవుతున్న సమస్యలు, ముఖ్యంగా గ్రూప్-1 నోటిఫికేషన్ ద్వారా మాల అభ్యర్థులకు జరుగుతున్నాయని పేర్కొంటున్న అన్యాయంపై రాష్ట్ర మాల సంఘాల నాయకులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది, మాజీ న్యాయమూర్తి జడ శ్రవణ్ కుమార్‌తో చర్చించారు. ఈ సందర్భంగా మాల విద్యార్థుల విద్యా అవకాశాలు, ఉన్నత విద్యలో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం వంటి కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానం అమలులో మాలలకు న్యాయం జరిగేలా



సంబంధిత అంశాలను పరిశీలించి, తగిన పరిష్కార మార్గాలపై చొరవ చూపాలని నాయకులు కోరారు. ఈ చర్చలో రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు, ప్రకాశం జిల్లా మాలల జేఏసీ అధ్యక్షులు కొప్పోలు ఏడుకొండలు, జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిడితోటి శ్రీరాములు, జై భీమ్‌రావ్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కే.వీ. కృష్ణారావు, మాలల జేఏసీ మీడియా కోఆర్డినేటర్ మిట్నసల శాంతరావుపాల్గొన్నారు. మాలవిద్యార్థులు,నిరుద్యోగులకు విద్యా, ఉద్యోగరంగాల్లోసమానఅవకాశాలు కల్పించడంతోపాటు, రిజర్వేషన్లఅమలులోఎదురవుతున్నసమస్యలనుపరిష్కరించేందు కు సంఘటితంగా కృషి చేయాల్సిన అవసరాన్ని నాయకులు ఈ సందర్భంగా ప్రస్తావించారు.

# దసరా సెలవులను ఆనందంగా గడపండి.. ప్రమాదాలకు దూరంగా ఉండండి:- ఎస్సై వేమన

(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:




దసరా సెలవులను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందంగా గడపాలని మార్కాపురం గ్రామీణ ఎస్సై వేమన సూచించారు. సెలవుల సమయంలో పిల్లలు సరదాగా గడిపే క్రమంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. దసరా సెలవుల్లో విద్యార్థులు వెలుగొండ ప్రాంతాన్ని సందర్శించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై హితవు పలికారు. ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లడం, భద్రతా నియమాలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందన్నారు. పర్యాటక ప్రాంతాలను సందర్శించేటప్పుడు పెద్దల పర్యవేక్షణలోనే వెళ్లాలని సూచించారు. పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు? ఎవరితో వెళ్తున్నారు? అనే విషయాలపై తల్లిదండ్రులు నిరంతరం దృష్టి సారించాలని తెలిపారు. సెలవుల సమయంలో విద్యార్థుల భద్రతే ముఖ్యమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా తీవ్ర ప్రమాదాలకు దారితీయవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పోలీసుల సూచనలు పాటిస్తూ దసరా సెలవులను సురక్షితంగా, సంతోషంగా గడపాలని

# విద్యుత్ డిమాండ్ పైపైకి ,మెదక్ జిల్లా లో రికార్డు విద్యుత్ డిమాండ్



(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:

విద్యుత్ డిమాండ్ పైపైకి ,మెదక్ జిల్లా లో రికార్డు విద్యుత్ డిమాండ్ రికార్డు డిమాండ్ కు దీటుగా విద్యుత్ సరఫరా జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ నారాయణ నాయక్ విద్యుత్ డిమాండ్ పైపైకి , వెళ్తున్నట్లు

మెదక్ జిల్లా లో రికార్డు విద్యుత్ డిమాండ్ రికార్డు డిమాండ్ కు దీటుగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు

జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ నారాయణ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ అంతరాయంపై వివిధ పత్రికల్లో వస్తున్న వరుస కథనాలపై ఆయన స్పందిస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు వాతావరణ మార్పులు ,ఎల్ ని నో ప్రభావం ,పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో రాష్ట్ర వ్యాప్తముగా విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యములో మెదక్ జిల్లాలోను విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని . గత సంవత్సరము అక్టోబరు నెలలో 282 మెగా వాట్ల డిమాండ్ నమోదు కాగా ,ఈ సంవత్సరము అక్టోబరు నెలలో 567మెగా వాట్ల డిమాండ్ నమోదు అయినది అనగా రెండింతల డిమాండ్ పెరిగిందన్నారు .గత ఎండాకాలం మార్చ్ నెల డిమాండ్ 506 మెగా వాట్ల డిమాండ్ దాటి రికార్డు సృష్టించిందని వివరించారు. .విద్యుత్ డిమాండ్ రోజు రోజుకు పెరుగుతూనే ఉందని వ్యవసాయము ,గృహ అవసరాల నుంచి విద్యుత్ డిమాండ్ పెరిగినప్పటికీ ,ముందస్తు ప్రణాళికతో సరఫరా వ్యవస్థను బలోపేతము చేయడంతో రికార్డు డిమాండ్ ను మెదక్ జిల్లా విద్యుత్ శాఖ సమర్థవంతముగా ఎదుర్కొంటుందని వివరించారు. విద్యుత్ కోతలు ,సరఫరా అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకొంటున్నారు .సబ్ స్టేషన్ ల వద్ద వోల్టేజీని మెరుగు పరచడానికి హైద్రాబాదు నుండి 17 2 యం వి ఎ ఆర్ కెపాసిటర్ బ్యాంకు లను యుద్ధ ప్రాతిపదికన తరలించి సబ్ స్టేషన్ ల వద్ద బిగించి వోల్టేజి ని మెరుగుపరిచామన్నారు. రామాయంపేట ,దొంగల్ ధర్మారం మరియు కుచాన్ పల్లి సబ్ స్టేషన్ లో పవర్ ట్రాన్సఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచి ఓవర్ లోడ్ సమస్యను అధిగమించామని . అవసరమైన చోట అదనపు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

జిల్లా వ్యాప్తంగా గృహ విద్యుత్ వినియోగదారులతోపాటు వ్యవసాయ సంబంధిత విద్యుత్తును నాణ్యంగా అంతరాయం లేకుండా సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని

ఈ విషయంలో తమ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మెదక్ విద్యుత్ శాఖ జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ నారాయణ నాయక్ తెలిపారు . అలాగే పొట్ట దశలో ఉన్న వరి పంటతోపాటు ఇతర పంటలు ఎండిపోకుండా విద్యుత్తు సరఫరా చేస్తున్నామని ఈ విషయంలో అన్నదాతలు ఏమాత్రం ఆందోళన చెందవద్దని నారాయణ నాయక్ స్పష్టం చేశారు .

# జి.జి.హెచ్ కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి - డాక్టర్ షేక్ మహబూబ్ వలి డిమాండ్

(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:

మార్కాపురం పట్టణంలోని ఏరియా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ( జిజిహెచ్) వద్ద గత 4 రోజులుగా నిరసన చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు మద్దతుగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి పరామర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

**కాంగ్రెస్ పార్టీ డిమాండ్లు:**

1. రాష్ట్రంలో ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న సుమారు 14,600 మంది కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి. వీరిలో స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది ఉన్నారు.
2. 100% గ్రాస్ జీతాన్ని (గ్రాస్ శాలరీ ) వెంటనే పునరుద్ధరించాలి.
3. పారామెడికల్ పోస్టులకు రెగ్యులర్ నియామక



నోటిఫికేషన్లను వెంటనే విడుదల చేయాలి.

"ఈ కాంట్రాక్టు ఉద్యోగులు 10 నుండి 16 సంవత్సరాలుగా ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నారు. కోవిడ్-19 సమయంలో ప్రాణాలకు తెగించి సేవ చేసిన వారికి ఇప్పుడు ఉద్యోగ భద్రత కూడా లేదు. నల్ల రిబ్బన్లతో వినూత్నంగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం" అని డా. వలి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, పూర్తి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున





డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, కాంగ్రెస్ నాయకులు పఠాన్ రసూల్ ఖాన్, జజ్జల జి. గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల లో న్యాయవాద పరిషద్ సన్నాహా సమావేశం

(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:

జగిత్యాల జిల్లా కోరుట్ల ఆదర్శనగర్ లోని ఆదర్శ యువజన సంఘం భవనం లో న్యాయవాద పరిషద్ సన్నాహా సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ న్యాయవాద పరిషద్ ప్రధాన కార్యదర్శి సంషాని సునీల్,కోరుట్ల న్యాయ వాద పరిషద్ గౌరవ అధ్యక్షులు బోయిని సత్యనారాయన,కోరుట్ల అధ్యక్షులు భీమానతి రఘు,ముఖ్య అతిథి గా కిసాన్ జాగరణ జాతీయ అధ్యక్షులు సుగుణకర్,ఆర్ఎస్ఎస్ విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ వడ్లకొండ రాజగంగాధర్,జిల్లా సహ వ్యవస్థ ప్రముఖ్ గట్ల శివ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ న్యాయవాద పరిషద్ ప్రధాన కార్యదర్శి సంషాని సునీల్ మాట్లాడుతూ అఖిల భారతీయ న్యాయవాద పరిషద్ జాతీయ స్థాయిలో 1992 సెప్టెంబర్ 7న ప్రారంభమైందనిరాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సీనియర్ నాయకులు,ప్రముఖ సామాజిక సంస్కర్త అయిన

దత్తోపంత్ ఠేంగ్డీ చొరవతో మరియు జస్టిస్ హెచ్.ఆర్ ఖన్నా,జస్టిస్ ఎం.రామా జోయిస్ వంటి ప్రముఖ న్యాయ కోవిదుల మార్గదర్శకత్వంలో ఈ



పరిషత్ స్థాపించబడిందని పేర్కొన్నారు. కోరుట్ల న్యాయ వాద పరిషద్ గౌరవ అధ్యక్షులు బోయిని సత్యనారాయణ మాట్లాడుతు భారతీయ సాంప్రదాయ మరియు సాంస్కృతిక విలువలకు అనుగుణంగా న్యాయవ్యవస్థలో సంస్కరణలు తీసుకురావడం,యువ న్యాయవాదులకు శిక్షణ ఇవ్వడం మరియు సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం న్యాయ కేంద్రాల ద్వారా అందించడం ఈ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. కోరుట్ల న్యాయవాద పరిషద్ అధ్యక్షులు భీమానతి రఘు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో భారతీయ విలువలను,నైతికతను పెంపొందించడం మరియు జాతీయ సమస్యలపై



న్యాయవాదులను చైతన్యపరచడడం సంస్థ యొక్క ముఖ్య లక్ష్మని కొత్తగా వృత్తిలోకి వచ్చే యువ న్యాయవాదులకు సీనియర్ల ద్వారా మార్గదర్శకత్వం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం కోరుట్ల న్యాయవాద పరిషత్ కమిటీని ప్రకటించారు. ఈ కార్యక్రమం లో న్యాయ వాదులు గోనేసదానందం,ఆడెపువినోద్,ఓటర్కారి శ్రీనివాస్, సుతారి శ్రీనివాస్,చింత సూర్య నారాయణ,ఆమెటి రమేష్,గట్ల ప్రకాష్,బూరుగు గణేష్,చిట్యాల శివ,వంగళ శ్రీనివాస్,బద్రి సృజన్,చింత కింది కిరణ్,లవద్యరాకేష్,రొండిరవి,నిఖిల్,కుందా రపువివేక్,రాజ్‌కుమార్,రాజేందర్,రాశాబత్తులరాజశే ఖర్,గణేష్,ప్రవీణ్ మణికంఠ. మహిళ న్యాయవాదులు నాగ నిర్మల,మోర్తాడ్ ఉమ,బద్ది నర్మదా,భీమానాతి మౌనిక,గొనె హారిక తదితరులు పాల్గొన్నారు.

# తీదేడు రామాలయం వద్ద ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి
- గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి

(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు తీదేడు గ్రామంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పండుగ మొదటి రోజైన 'ఎంగిలి పూల బతుకమ్మ' వేడుకలను స్థానిక రామాలయం ఆవరణలో గ్రామస్థులు, మహిళలు కలిసి ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి పాల్గొని వేడుకలను ప్రారంభించారు. మహిళలు రంగురంగుల పూలతో అంగరంగ వైభవంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. తీదేడు రామాలయం ఆవరణమంతా పూల పరిమళాలు, మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలతో పండుగ శోభను సంతరించుకుంది.

**సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే**

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..



"ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ జరుపుకునే బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తుంది. తరతరాలుగా వస్తున్న మన ఆచార సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. బతుకమ్మ వేడుకలు గ్రామీణ ప్రాంత గొప్పతనాన్ని, మన జీవన విధానాన్ని ప్రపంచానికి చాటిచెబుతాయి.

తీదేడు గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

**కన్నుల పండువగా కోలాటాలు, ఆటపాటలు**

మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి తీరొక్క పాటలతో, కోలాటాలతో సందడి చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, క్రీడా ప్రేమికులు మరియు గ్రామ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# డిండి:మండలంలో దుర్గామాత విగ్రహమును ప్రతిష్టించకుండానే నిమజ్జనం

(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:

శరన్న నవరాత్రి ఉత్సవంలో భాగంగా దుర్గామాత ప్రతిష్టించాలన్న స్థలంపై డిండి మండలం శాంతి గూడెంలో రెండు వర్గాల మధ్య తలెత్తిన వివాదం ముదిరింది. చివరకు అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించకుండానే నిమజ్జనం చేశారు, స్థలవి వాదం కారణంగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగడంతో ఈ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది ఈ ఘర్షణ పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు

# జగిత్యాల జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.





**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**

జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్స్‌లో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి టోర్నమెంట్ మరియు సెలక్షన్స్--2026--27 కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అండర్--14, అండర్--17 బాలబాలికల బాక్సింగ్, తైక్వాండో,కరాటే పోటీలకు జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ హాజరైపోటీలనుప్రారంభించి,క్రీడాకారులనుఅభినందించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు
జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జగిత్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు ఆకాంక్షించారు.సమయం అందరికీ సమానంగా ఉంటుంది అని దాన్ని సద్వినియోగం చేసుకున్న వారికి ఉత్తమ ఫలితాలు పొందుతారని అన్నారు.తెలంగాణ క్రీడాకారిణిలు ఆసియా క్రీడల్లో పాల్గొని పతాకాలు సాధించి ఒలంపిక్స్ కు అర్హత సాధించారని,రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కి కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ కౌన్సిలర్ లు దుమాల రాజ్ కుమార్ ప్రశాంత్ రావు, జుంబర్తి రాజ్ కుమార్,టెక్నికల్ శ్రీను బాబు కరాటే చైర్మన్ లింగయ్య కరాటే ప్రధాన కార్యదర్శి అరుముల్ల పవన్ ఎస్ జి ఎఫ్ కార్యదర్శి చక్రధర్ రావు నల్ల నవీన్ సంతోష్ సంపత్ గోదావరిఖానీ శ్రీనివాస్ నాయకులు చందా పృథ్వీ ,శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పెత్రమాసం సందర్భంగా అమరవీరుల స్థూపానికి బియ్యం అందచేత.



**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**



కేంద్రంలో పెత్ర మాసం సందర్భంగా చనిపోయిన పెద్దలను స్మరిస్తూ బియ్యం అందించే ఆచారంలో బాగంగా తెలంగాణ కోసం ఆత్మ బలిదానం చేసుకున్న 1400 వందల మంది అమరులను స్మరించుకుంటూ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి బియ్యం అందజేసి అమరులకు జహోర్లు అర్పించిన తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. డోలి సత్యనారాయణ తదితరులు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు అమలు చేసినపుడే అమరులకునిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు మైస శ్రీనివాస్, పిల్లి సుధాకర్, శంతన్ రామరాజు, ఖాజాపాష, మైస నాగయ్య, కొండ బత్తుల ఈశ్వర్, అక్కెర మోహన్ రావు, రమణయ్య,మామిడాల సత్యనారాయణ, బాలాష్టి రమేష్, కందగట్ల వెంకన్న,కృష్ణ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు

**-రూ.8.75 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్..**
**-రూ.5 కోట్లతో సింగభూపాలెం చెరువు కట్ట అభివృద్ధి**

**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**

సుజాతనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నట్లు కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. సుజాతనగర్ 22వ డివిజన్‌లో రూ. 8.75 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్, సింగభూపాలెం చెరువు కట్ట అభివృద్ధికి రూ. 5 కోట్లు, కొత్తగూడెం రింగ్ రోడ్డుకు రూ. 500 కోట్ల నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. బృందావనం సమీపంలో 18 ఎకరాల్లో స్టేడియం ఏర్పాటుకు, మహిళలకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, మేయర్ మూడు గణేష్, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లాల్ సింగ్, ఇతర ప్రజాప్రతినిధులు, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ కళ్యాణ వెంకన్న



**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**

పుంగనూరు పట్టణంలోని శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసులాచారి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పట్టువస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం స్వామివారికి మహా మంగళహారతి సమర్పించారు.తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న ఈ శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో టీటీడీ ఆచారాల ప్రకారం నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ సిబ్బంది తీర్థప్రసాదాలు అందజేశారు

# ఏపీలో స్థానిక ఎన్నికలు.. ఎస్ఈసీ కీలక ప్రకటన

**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం పూర్తిగా సన్నద్ధంగా ఉందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్చంద్ర పునేఠా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలక ప్రణాళికను ఆయన మీడియాకు వెల్లడించారు.
రాష్ట్రంలో నిర్వహించనున్న స్థానిక ఎన్నికలకు సంబంధించి కొన్ని ముఖ్యమైన అంశాలు క్రింది విధంగా ఉన్నాయి:
గ్రామ పంచాయతీ ఎన్నికలను మొత్తం మూడు విడతల (దశల్లో) పద్ధతిలో నిర్వహించనున్నారు.
పురపాలక సంఘాలు (మున్సిపాలిటీలు), నగరపాలక సంస్థలకు (కార్పొరేషన్లకు) ఒకే విడతలో ఎన్నికలు పూర్తి చేయాలని నిర్ణయించారు.
మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (జడ్పీటీసీ) ఎన్నికలను



రెండు దశల్లో నిర్వహించే విధానంపై తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు.ఎన్నికలకు సంబంధించి అధికారికంగా నోటిఫికేషన్ లేదా షెడ్యూల్ వెలువడిన ఆ క్షణం నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) కఠినంగా అమల్లోకి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# ఏపీ కేబినెట్ మంత్రుల ప్రెస్ మీట్

**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశంఅనంతరంఅమరావతిలోనిసచివాలయంలో కేబినెట్ మంత్రులు మీడియాతో మాట్లాడి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన వర్గాలకు (బీసీలకు) సముచిత గౌరవం మరియు సముచిత



స్థానం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టంచేశారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనిసంకల్పించామని, వెనుకబడిన వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించి సముచిత గౌరవం ఇస్తామని ఆయన తెలిపారు. పైన ఉన్న ప్లే బటన్‌పైక్లిక్ చేసి ఈ సమావేశానికి సంబంధించిన లైవ్ వివరాలను చూడవచ్చని తెలిపారు.

# విజయవాడ దుర్గమ్మ దివ్య దర్శనం టికెట్లు విడుదల



**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో రాబోయే దసరా శరన్నవరాత్రులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు అత్యంత ఘనంగా మరియు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం అక్టోబర్ 11, 12, 13 తేదీలకు సంబంధించిన రూ. 1,000 విలువైన ప్రత్యేక 'అమ్మవారి దివ్య దర్శనం' టికెట్లను రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 'మన మిత్ర' వాట్సాప్ సేవల ద్వారా పూర్తిగా డిజిటల్ పద్ధతిలో అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ ప్రత్యేక సేవలలో భాగంగా ఇంద్రకీలాద్రిలోని ఈవో కార్యాలయంలో దేవస్థాన ఈవో వి.కె. సీనా నాయక్ ఈ విశేష దర్శన టికెట్లను అధికారికంగా విడుదల చేశారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఈ ఆన్‌లైన్ వాట్సాప్ సేవలను సద్వినియోగం చేసుకుని అమ్మవారిని దర్శించుకోవాలని దేవస్థాన అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# సముద్ర స్నానానికి వెళ్లి ఏడుగురు యువకులు గల్లంతు

**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చోటుచేసుకున్న ఈ ప్రమాదకర సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలంలోని పాకాల బీచ్‌లో సరదాగా సముద్ర స్నానానికి వెళ్లిన ఏడుగురు యువకులు ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే మెరైన్ పోలీసులు అప్రమత్తమై తక్షణమే స్పందించారు.



సముద్రంలోగాలించి వారిలో ఐదుగురిని సురక్షితంగాఒడ్డుకు చేర్చినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఒడ్డుకు చేర్చిన వారిలో నలుగురి పరిస్థితి మాత్రం అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం అందుతోంది. మరోవైపు గల్లంతైన మిగతా ఇద్దరు యువకుల కోసం మెరైన్ పోలీసులు మరియు రెస్క్యూ సిబ్బంది తీవ్రంగా గాలింపు చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

# దేవి నవరాత్రులు.. అమ్మవారికి ఏ రోజు ఏ పువ్వులు సమర్పించాలో తెలుసా?

**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**

2026లో అత్యంత వైభవంగా శరన్నవరాత్రులు అక్టోబర్ 11 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పవిత్రమైన తొమ్మిది రోజుల పాటు భక్తులు భక్తిశ్రద్ధలతో దుర్గాదేవిని తొమ్మిది వివిధ రూపాల్లో పూజిస్తారు. అమ్మవారి అనుగ్రహం పొందడానికి నవరాత్రులలో ప్రతి రోజూ ప్రత్యేకమైన పూలతో పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా మొదటి రోజు శైలపుత్రి అమ్మవారికి తెల్ల గన్నేరు పూలతో, రెండో రోజు బ్రహ్మచారిణికి మందార పూలతో పూజలు చేస్తారు. అలాగే మూడో రోజు చంద్రఘంటకు తామర లేదా పసుపు పూలు, నాలుగో రోజు కూష్మాండకు మందార లేదా మల్లె పూలు సమర్పిస్తారు. ఐదో రోజు స్కందమాతకు బంతిపూలతో, ఆరో రోజు కాత్యాయనికి పసుపు పూలతో అర్చన చేస్తారు. ఇక ఏడో రోజు కాలరాత్రికి అపరాజిత పూలను, ఎనిమిదో రోజు మహాగౌరికి మల్లె పూలను సమర్పించి భక్తులు అమ్మవారిని భక్తితో కొలుస్తారు. ఈ విధంగా నవరాత్రుల పూజా విధానంలో అమ్మవారికి ఎంతో ప్రీతిపాత్రమైన పువ్వులను భక్తితో సమర్పించి విశేషమైన ఫలితాలను పొందవచ్చని ఈ కథనం ద్వారా ఆధ్యాత్మిక విశేషాలను



# నవంబర్ 15 నాటికి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేయాలి: చంద్రబాబు

**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు తాము పూర్తిగా సిద్ధంగా ఉన్నామని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ముఖ్యంగారాబోయే కాలంలో పరిపాలనాపరమైన ఇబ్బందులు రాకుండా ఉండేందుకు, నవంబర్ 15 నాటికి ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని సజావుగా



పూర్తి చేయాలని ఆయన అధికారులకు మరియు పార్టీ శ్రేణులకు గట్టిగా సూచించారు. ఆ తర్వాత మళ్లీ యథావిధిగా రాష్ట్రంలో సాధారణ పాలనపై, అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలని ఆయన దిశానిర్దేశం చేశారు. అంతేకాకుండా, రాబోయే స్థానిక ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, దీనికి సంబంధించి ఆయా నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్ మంత్రులే పూర్తి బాధ్యత తీసుకోవాలని సీఎం చంద్రబాబు గట్టిగా స్పష్టం చేసినట్లు ఈ వార్త ద్వారా తెలుస్తోంది.

# ఎన్నికలు వస్తున్నాయని హడావుడి... అభివృద్ధి పేరుతో ఆర్భాటం!

**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**

స్థానికసంస్థలఎన్నికలసమయందగ్గరపడుతున్న తరుణంలో,రాష్ట్రంలోఎక్కడచూసినాశంకుస్థాపనల హడావుడి విపరీతంగా పెరిగిపోయింది. అసలు ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల చేస్తారనే దానితో సంబంధం లేకుండా, ప్రచారంలో భాగంగా ఎక్కడ చూసినా శంకుస్థాపనల హోరు మరియు ఆర్భాటాలు మొదలయ్యాయి. అసలు ఈ విషయంలో ప్రజా సంఘాల నుండి మరియు మేధావుల నుండి వస్తున్న ప్రధాన ప్రశ్న ఏమిటంటే, ఎలాంటి వర్క్ ఆర్డర్ లేకుండా కేవలం హడావుడిగా శంకుస్థాపనలు ఎందుకు చేస్తున్నారనేదే. ప్రజలకు నిజంగా అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వాలకు లేదా నాయకులకు ఉంటే, ముందుగా ఆయా




పనులకుసంబంధించినపరిపాలనా అనుమతులు తీసుకోవాలని, సరైన పార్క్ ఆర్డర్లు జారీ చేయాలని, ఆ తర్వాతే పనుల కోసం కచ్చితంగా నిధులు కేటాయించాలని, ఆ ప్రక్రియ అంతా పూర్తయ్యాక మాత్రమే పనులు ప్రారంభించాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. కానీ, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, ప్రజలను మభ్యపెట్టేలా కేవలం శంకుస్థాపనలు చేసి, ఫోటోలకే ఫోజులిచ్చి, ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేయడం అనేది నిజమైన అభివృద్ధి కిందకు రాదని ఈ వార్త తీవ్రంగా విమర్శిస్తోంది. ప్రజలకు ఎప్పటికీ శంకుస్థాపన రాళ్లు అవసరం లేదని, కాలయాప్తం చేయకుండా కళ్లకు కనిపించేలా సకాలంలో పూర్తయ్యే నిజమైన అభివృద్ధి పనులే ప్రజలకు కావాలని ఈ పోస్ట్ ద్వారా స్పష్టం చేయడం జరిగింది.

## ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ పార్టీ సభకు అనుమతి ఇవ్వకపోవడం పై ఎమర్జెన్సీ ని తలపిస్తున్నాడని ఖండించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
దేశ రాజధాని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ఏర్పాటు చేసే సభకు అనుమతి ఇవ్వక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎమర్జెన్సీ తలపిస్తున్నాడని మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి జీవన్ రెడ్డి ఖండించారు ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు మాట్లాడే హక్కు ఉంది దాన్ని కాలరాయడం ప్రధానమంత్రి కి తగదనిఈ విధంగా చేయడం గతంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించినట్లు లాగా ఢిల్లీని ప్రధానమంత్రి ఆధీనంలోకి తీసుకున్నాడని ఇది పద్ధతి కాదని దీని వ్యతిరేకిస్తున్నామని జీవన్ రెడ్డి అన్నారు సభలో సమావేశాలు నిర్వహించుకునే అధికారం ఉందని ప్రభుత్వం ఇలా చేయడం బాగాలేదని దీన్ని మేము ఖండిస్తున్నాం అని జీవన్ రెడ్డి అన్నారు ఇది ఇలా ఉండగా ప్రజలు విద్యావేత్తలు రాజకీయ నాయకులు భారతదేశ పౌరులు కాక్రోచ్ పార్టీని పూర్తిగా నిషేధించాలని, ఉక్కు పాదంతో అణిచివేయాలని దేశాన్ని విచ్చినం చేసే శక్తులను ఉక్కు పాదంతో అనచివేయాలని కాక్రోచ్ పార్టీని పూర్తిగా బహిష్కరించి, వెంటనే అరెస్టు చేసి భారత రాజ్యాంగం ప్రకారం వారి శిక్షలు వేయాలని దేశాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు

## మైతాపూర్కొడిమ్యాల సుజిత్ కుమార్కు 60 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కును అందచేసిన మాజీ ఎంపీటీసీ గోపిరాజ రెడ్డి



**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మహితపూర్ గ్రామములో కొడిమ్యాల సుజిత్ కుమార్ కి ఆరోగ్యం బాగా లేనందున చికిత్స చేయుంచు కొని హాస్పిటల్ బిల్లుల కొరకు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆశ్రయించగా వారి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది దరఖాస్తు చేయగా అట్టి చికిత్స ఖర్చు ల నిమిత్తం సుజిత్ కుమార్ కు మంజూరు అయిన అరువది వేల రూపాయల మంజూరు అయిన సహాయ నిధి చెక్కును మాజీ ఎంపీటీసీ సభ్యులు గోపి రాజారెడ్డి అందచేశారుఈ సందర్బంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు
ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ గోపి రాజారెడ్డి స్థానిక వార్డ్ సభ్యులు బుస గంగ మల్లయ్య రాయికల్ పట్టణ ఆర్య సంఘం అధ్యక్షులు గంప ఆనందం కొడిమ్యాల శ్రీనివాస్ అంజి తదితరులు పాల్గొన్నారు

## ఇటిక్యాల గ్రామ సేవా సమితి నూతనంగా ఎన్నికైన అభివృద్ధి కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన దావసంత సురేష్




**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
జగిత్యాల,రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ సేవ సమితి అభివృద్ధినూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు ప్రతాపు రెడ్డి ఉపాధ్యక్షులు రొట్టె శ్రీనివాస్ కోశాధికారి రాజు కుమార్ మరియు కమిటీ సభ్యులు జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ని మర్యాదపూర్వకంగా కాలువగా నూతన కార్యవర్గ సభ్యులకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆదిరెడ్డి విష్ణు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో12 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు




**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
జగిత్యాల పట్టణంలోని పావని కంటి ఆసుపత్రిలో రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 12 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించారుఈ సేవా కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని నిరుపేదలకు కంటి శస్త్రచికిత్సలు చేసారు.అనంతరం శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు, అవసరమైన మందులను పంపిణీ చేశారు. నిరుపేదలకు కంటి చూపును అందించి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, రోటరీ క్లబ్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జయ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని ఆహ్వానించిన నిర్వాహకులు



**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
జగిత్యాల పట్టణం జయదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 15 వ పంచదశ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు జగిత్యాల మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించారు

ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కి అందజేశారు.అనంతరం జయదుర్గా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ..దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించేలా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జయదుర్గా సేవా సమితి నిర్వాహకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, దాసరి దామోదర్, నలువాల శ్రీకాంత్, బిట్టు, గాదె కార్తీక్, అలిశెట్టి కిషన్, సింగారావు, నడిపి గంగారాం, తిరుపురం రాంచందర్, ద్యావనపెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి రెచ్చగొట్టే మాటలతో జగిత్యాల అభివృద్ధి పనులకు అడ్డం పడుతున్నారు- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆరోపణ




**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ప్రెస్ మీట్జగిత్యాల అభివృద్ధి చేస్తూ ఉంటే సీనియర్ నాయకులు వారి స్థాయి తగ్గించుకొని మాట్లాడుతున్నారు.
నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ భూమిపూజ చేసిన సీనియర్ నాయకులు.దానికి రహదారి లేదు పేపర్కూడా లేకపోవడం విడ్డూరంగా ఉంది.కాలని లో డ్రైనేజీ వెళ్ళే పరిస్తితి లేదు.నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలని స్థల సేకరణ ఒక స్కాం..స్థలం నిరుపయోగంగా మారింది అని మాజీ ఎంపీ కవిత సహకారం తో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కు భూమిపూజ చేయటం జరిగింది.జీవన్ రెడ్డి రెచ్చగొట్టే మాటలతో జగిత్యాల అభివృద్ధి పనులకు అడ్డం పడుతున్నారు.కేంద్రం జివిస్టి పెంచడం వల్ల 8 కోట్ల అదనంగా మెడికల్ కాలేజీ పనుల పై భారం పడిందని అన్నారు.జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ గా ఉండి ప్రభుత్వం తో ఉన్న 7 నెలల సమయంలో మెడికల్ కాలేజీ అర్బన్ హౌసింగ్ కాలని పనులు ఎందుకు పట్టించుకోలేదుప్రభుత్వం తో కలసి పని చేస్తున్న...అవసరం అయితే సభ్యత్వం తీసుకుంటా..మెడికల్ కాలేజీ కి పాత బకాయిలు 40 కోట్లు మంజూరు చేయటం జరిగింది.నలువైపులా డబల్ రోడ్డు మంజూరు చేసి పనులు కూడా జరుగుతున్నాయి.సంజయ్ కుమార్ జీవితం జగిత్యాల ప్రజలకు తెరచిన పుస్తకం.
నాకు పేరు వస్తుందనే అనవసర ఆరోపణలు.
రోల్లవాగు ప్రాజెక్ట్ అటవీ అనుమతుల కారణంగా ఆలస్యం అవుతున్నాయి.ముంపు కు గురవుతున్న అటవీ భూమి 827 ఎకరాలకు రెవెన్యూ భూమి ఇవ్వడం ద్వారా అటవీ అనుమతుల ప్రక్రియ ప్రారంభం అయింది.అటవీ శాఖ కు ఇంకా కొంత రెవెన్యూ భూమి కోసం సర్వే కూడా అవుతుంది.
మెడికల్ కాలేజీ పనులు కొంత అలస్యం అయ్యాయివైద్య విద్యార్థులు వారి ఆవేదన నిరసన తెలిపారు.నేను కలెక్టర్ వెళ్ళి మాట్లాడగా వారు మాకు సన్మానం చేశారు .త్వరలోనే పనులు పూర్తి చేస్తాం..ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు.
ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చాను.
200 కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్కాంప్లెక్నిర్మాణపనులుశరవేగంగాజరుగుతున్నాయి.వేజ్ నాన్ వెజ్ మార్కెట్ త్వరలోనే ప్రారంభిస్తాం..అభివృద్ధి కి అడ్డం పడాలని అజెండా పెట్టుకొని విమర్శ..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ గిరి నాగభూషణం బండ శంకర్ కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసరి అనిల్ సభ్యులు కత్రోజ్ గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రాజేష్ కాంగ్రెస్ సేవాదళ్ స్టేట్ సెక్రటరీ ముకేష్ ఖన్నా టౌన్ యూత్ అధ్యక్షులు దయల శరత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భార్యలు ప్రజా ప్రతినిధులు అయితే పెత్తనమంతా భర్తల చేతిలోనే!! పంచాయతీ వార్డు మెంబర్ నుండి జిల్లా, మండల, ప్రజా పరిషత్, మున్సిపల్ కౌన్సిలర్లుగా...




**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
**భార్యలు ప్రజా ప్రతినిధులు అయితే పెత్తనమంతా భర్తల చేతిలోనే!!**
ఇలా గ్రామపంచాయతీ వార్డు మెంబర్ నుండి జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజా పరిషత్, మున్సిపల్ కౌన్సిలర్లుగా భార్యలు ఉంటే పిత్తనమంతా భర్తలదే వారు అధికార కార్యక్రమాలు కూడా పాల్గొన్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం లేదు
మహిళలను కోటీశ్వరులు చేయాలన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలా మహిళలపై చిన్నచూపు చూసి భర్తలకు పిత్తనం ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు దీనిని అధికార దుర్వినియోగం అంటారు అనే విషయాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని అధికారులు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు ఇలాంటి ఘటన గొల్లపల్లి మండలం మల్లన్న పేటలో ప్రజలు తిరుగుబాటు చేయడంతో కథ మొదటికీ వచ్చింది ఇలా భార్యలు ప్రజాప్రతినిదులైతే భర్తల అధికారశీ చెల్లాయిస్తే వారిపై ప్రజలు తిరుగుబాడాలని విద్యావేత్తలు అంటున్నారు మల్లన్న పేటలో సర్పంచ్ లేకుండానే హైమాస్ట్ లైట్ల ప్రారంభం.. ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు అవమానం...జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేస్తామన్న ఉప సర్పంచ్ ముత్యాల స్వామి...గ్రామంలో సర్పంచ్ పదవి భార్యదైతే.. పెత్తనం మాత్రం భర్తదా? అన్న విమర్శలుజగిత్యాలజిల్లాగొల్లపల్లిమండలంమల్లన్నపేటలోవెల్లువెత్తుతున్నాయి. సర్పంచ్ సిద్దెంకి లక్ష్మి భర్త, ఐదో వార్డు సభ్యుడు సిద్దెంకి మల్లారెడ్డి సర్పంచ్కుబదులుగాతానేఅధికారాలుచలాయిస్తున్నారంటూ గ్రామ ఉప సర్పంచ్ ముత్యాల స్వామి ఆరోపించారుభార్య పదవిని అడ్డం పెట్టుకునిఅధికారదుర్వినియోగానికిపాల్పడుతున్నారనివిమర్శించారు.గ్రామసర్పంచ్లక్ష్మిఅందుబాటులో లేని సమయంలోనూ ఆమె భర్త మల్లారెడ్డి సర్పంచ్ హోదాలో వ్యవహరిస్తూ వివిధ అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నారని ఉప సర్పంచ్ ఆరోపించారుగ్రామంలో ఉప సర్పంచ్తో పాటు తోటి వార్డు సభ్యులకు కనీస ప్రోటోకాల్ మర్యాదలు సైతం పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. **హైమాస్ట్ లైట్ల ప్రారంభంపై వివాదం !**
బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గ్రామంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవం వివాదానికి దారితీసింది. సర్పంచ్ లక్ష్మి లేకుండానే ఆమె భర్త మల్లారెడ్డి వాటిని ప్రారంభించడంపై ఉపసర్పంచ్అభ్యంతరంవ్యక్తంచేశారు.
ప్రజాప్రతినిధులహోదాలు, బాధ్యతలను పక్కనపెట్టి తనఇష్టానుసారంగావ్యవహరిన్తున్నారని ఆరోపించారుఎన్నికైన ప్రజాప్రతినిధుల హక్కులు, గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి, భార్య పదవిని అడ్డం పెట్టుకుని పెత్తనం చెలాయిస్తున్నారని మండిపడ్డారు.అయితే ఇలా చేయడం మొదటిసారి కాదని గతంలోను పలు సందర్భాలలో ఇలాంటి ఘటనలే జరిగాయని తెలిపారు.ఈ వ్యవహారంపై త్వరలోనే జిల్లా పంచాయతీ అధికారిని కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు ఉప సర్పంచ్ ముత్యాల స్వామి తెలిపారుగ్రామపంచాయతీపాలనలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే సహించేది లేదని పేర్కొన్నారు. మల్లన్నపేటలో చోటుచేసుకున్న ఈ పరిణామాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

## బీసీ రిజర్వేషన్లపై కోర్టుల రాజకీయం: ప్రతిపక్షం తీరుపై ప్రజాక్షేత్రంలో తీవ్ర నిలదీతలు!




**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు మరియు బీసీ రిజర్వేషన్ల అంశంపై రాజకీయంగా తీవ్ర దుమారం చెలరేగుతోంది. ఇరవై పందొమ్మిది తర్వాత గత ప్రభుత్వ హయాంలోనూ, నేడు ప్రస్తుత ప్రభుత్వ పాలనలోనూ రిజర్వేషన్ల అమలు విషయంలో కోర్టులను ఆశ్రయించడం, పరస్పరం కేసులు వేయించుకోవడంపై బలహీన వర్గాల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఎన్నికల సమయంలో బీసీల సంక్షేమం గురించి గొప్పలు చెప్పే పార్టీలు, అధికారంలోకి వచ్చాక లేదా అధికారం కోల్పోయాక కోర్టుల ద్వారా రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.ఈ పరిణామాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షం పాత్రపై ప్రజల్లో తీవ్రమైన చర్చ జరుగుతోంది. అధికార పక్షం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మరియు రిజర్వేషన్ల కోతలను ఎత్తిచూపడంలో ప్రతిపక్షం పూర్తిగా విఫలమవుతోందని, అసలు ప్రతిపక్షం నిద్రపోతుందా లేక ఉద్దేశపూర్వకంగానే మౌనం వహిస్తోందా అని ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షం నిద్రమత్తు వీడి, అధికార పక్షాన్ని గట్టిగా నిలదీయాలని ప్రజలు కోరుకుంటున్నారు. కేవలం నామమాత్రపు ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులకు పరిమితం కాకుండా, ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాలు చేయాలని స్పష్టం చేస్తున్నారు. రాబోయే భవిష్యత్తులో తిరిగి అధికారం సాధించాలన్నా, ప్రజల నమ్మకాన్ని పూర్తిగా చూరగొనాలన్నా ప్రతిపక్షం ఇప్పటి నుంచే పోరాట పంథాను ఎంచుకోవాలని ప్రజలు గట్టిగా ఆశిస్తున్నారు.

## బీసీ రిజర్వేషన్ల పేరుతో మోసం.. ప్రజలాగ్రహం తప్పదు!




**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
బీసీ రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టులో గాని, హైకోర్టులో గాని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొట్టికాయలు వేసినా, న్యాయస్థానాల నుంచి ఎన్ని హెచ్చరికలు వచ్చినా పాలకులకు మాత్రం ఇంకా బుద్ధి రాలేదు. రిజర్వేషన్లు ఏ పరిస్థితుల్లోనూ 50 శాతం మించకూడదనే స్పష్టమైన న్యాయస్థానపు తీర్పులను బేఖాతరు చేస్తూ, కేవలం పదే పదే "బీసీ రిజర్వేషన్లు" అంటూ బీసీ వర్గాలను మత్తులో పడేసి కాలం వెళ్లదీస్తున్నారు. రాజ్యాంగబద్ధమైన హక్కుల గురించి మాట్లాడే పాలకులు, క్షేత్రస్థాయిలో మాత్రం కేవలం ఓట్ల రాజకీయాల కోసం ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారు.
ఇందులో భాగంగానే, అప్పడప్పుడు హడావుడిగా వంగూరివాడలో ఐదు శంకుస్థాపనలు చేసి, ప్రజలను మభ్యపెట్టి లబ్ధి పొందాలని చూస్తున్న వైనం అందరికీ స్పష్టంగా అర్థమవుతోంది. అభివృద్ధి పేరుతో డ్రామాలు ఆడుతూ, ఎన్నికల సమయంలో ఓట్ల కోసం మాత్రమే బీసీలను వాడుకుంటున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులకు కొంతలో కొంతైనా జ్ఞానోదయం కాకపోతే, చైతన్యవంతమైన ప్రజలు తిరగబడి తగిన బుద్ధి చెప్పే సమయం అతి సమీపంలోనే ఆసన్నమైంది.
మరోవైపు, ఈ విధానాల వల్ల ఎస్సీ, ఎస్టీ వర్గాలు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నాయని, కేవలం కొందరి ప్రయోజనాల కోసమే మళ్లీ అవే తప్పులు పునరావృతం చేస్తున్నారని విశ్లేషకులు మరియు స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చట్టపరమైన పరిమితులను, 50 శాతం నిబంధనను ఉల్లంఘిస్తూ పాలకులు సాగిస్తున్న ఈ ద్వంద్వ వైఖరిని అన్ని వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.
ఒకప్పుడు తెలుగుదేశం పార్టీని (టీడీపీ) అచ్చంగా బీసీల పార్టీగా, బీసీలదే అని గొప్పగా చెప్పుకునేవారు. కానీ, అధికారంలోకి వచ్చాక ఆనాడు నమ్ముకున్న ఆ బీసీలనే నేడు నిలువునా మోసం చేస్తూ, వారి వెన్నుపోటు పొడుస్తున్నారు. తమను కేవలం ఓటు బ్యాంకుగా మలుచుకుంటున్న తీరుపై బీసీ వర్గాలలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే, మోసపోయిన ఆ బీసీలే ఎదురు తిరిగి పాలకులను తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి!

# విడుదల చేయకపోతే నిరాహారదీక్ష లేదా పాదయాత్ర చేపడతా కేంద్రానికి సోనం వాంగ్‌చుక్ హెచ్చరిక



**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
ఢిల్లీలో పోలీసులు అదుపులోకి తీసుకున్న నాయకులు, నిరసనకారులను 24 గంటల్లో విడుదల చేయాలని పర్యావరణ ఉద్యమకారుడు సోనం వాంగ్‌చుక్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాను నిరాహారదీక్ష లేదా పాదయాత్ర చేపడతానని హెచ్చరించారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసనలకు పిలుపునిచ్చింది. నిరసనకు అనుమతి లేదని పేర్కొంటూ పోలీసులు పాల్గొన్న నాయకులు, విద్యార్థులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ చర్యలను వాంగ్‌చుక్ ఖండిస్తూ, పరిస్థితి ప్రకటించని ఎమర్జెన్సీని తలపిస్తోందని వ్యాఖ్యానించారు.మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, పినరయి విజయన్, మాణిక్ సర్కార్ తదితర నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తనకు తెలిసిందని వాంగ్‌చుక్ పేర్కొన్నారు. వారి నిర్బంధాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.నిరసనకు పలువురు రాజకీయ నాయకులు మద్దతు ప్రకటించడం సంతోషాన్ని కలిగించిందని ఆయన అన్నారు. అయితే వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిసి ఆందోళన చెందానని తెలిపారు. వారందరినీ మరుసటి రోజులోగా విడుదల చేయాలని, లేకపోతే నిరాహారదీక్ష లేదా పాదయాత్ర చేపడతానని స్పష్టం చేశారు.

# సర్ కు మద్దతు గా విశ్రాంత ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:**
భారత ఎన్నికల సంఘం (ఈసీఐ ) ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) ప్రక్రియకు మద్దతుగా 124 మంది మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు బహిరంగ లేఖను విడుదల చేశారు. ఎన్నికల్లో అక్రమాలు, ఓట్ల చోరీ జరిగాయంటూ చేసే ఆరోపణలకు విశ్వసనీయమైన ఆధారాలు ఉండాలని వారు స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరిగాయంటూ ఇండియా కూటమి నేతలు, కాక్రోచ్ జనతా పార్టీ ఆరోపిస్తున్న వేళ విశ్రాంత ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు లేఖ రాయడం సంచలనంగా మారింది.
ఈ సందర్భంగా తాము ఏ రాజకీయ పార్టీకి చెందినవాళ్లం కాదని మాజీ అధికారులు లేఖలో పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాల రూపకల్పన, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత వంటి అంశాల్లో తమకు ప్రత్యక్ష అనుభవం ఉందని వివరించారు. గతంలో బూత్‌ల ఆక్రమణ, బ్యాలెట్ బాక్సుల చోరీ, ఓటర్లను ఓటు వేయకుండా అడ్డుకోవడం వంటి అక్రమాలు జరిగేవని గుర్తుచేశారు. ప్రస్తుతం ఎన్నికల నిర్వహణలో పలు భద్రతా చర్యలు అమలవుతున్నాయని విశ్రాంత అధికారులు పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పోటీ చేసిన అభ్యర్థుల ఏజెంట్లు ఓట్ల లెక్కింపును పర్యవేక్షిస్తారని వివరించారు. ఈవీఎంలను అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో సీల్ చేసి, పర్యవేక్షణకు వీలుగా భద్రపరుస్తారని తెలిపారు. అలాగే, వీవీప్యాట్ స్లిప్పులను ఈవీఎంల లెక్కలతో సరిపోల్చే విధానం కూడా ఉందన్నారు. ఈ సందర్భంగా 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికలను ఉదాహరణగా పేర్కొన్నారు. ఆ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఒక్క చోట కూడా రీపోలింగ్ అవసరం లేకుండా ఎన్నికలు పూర్తయ్యాయని, 1951 తర్వాత అత్యధిక ఓటింగ్ శాతం నమోదైందని తెలిపారు. మహిళా ఓటర్లు రికార్డు స్థాయిలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో అమలవుతున్న పర్యవేక్షణ, భద్రతా చర్యల వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు సంబంధించి కుట్ర జరిగినట్లు నిరూపించే ఆధారాలు లేవని విశ్రాంత అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల అక్రమాలపై ఆరోపణలు చేసేవారు అందుకు తగిన ఆధారాలను ప్రజల ముందుంచాలని కోరారు. కాగా, ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనల్లో పాల్గొనేందుకు ప్రయత్నించిన పలువురు ప్రతిపక్ష నేతలను నేడు ఢిల్లీలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో నలుగురు మాజీ ముఖ్యమంత్రులు కూడా ఉన్నారు. ఇలాంటి సమయంలో విశ్రాంత ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల లేఖ చర్చనీయాంశమైంది.

# మైనర్ బాలిక కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు 8 మంది అరెస్ట్ 6 మొబైల్ ఫోన్లు, ఒక ఆటో స్వాధీనం




**హైదరాబాద్, (ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:**
మైనర్ బాలికను కిడ్నాప్ చేసి వ్యభిచార గృహానికి విక్రయించిన దారుణ ఘటనలో 8 మంది నిందితులను టోలిచౌకి పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 6 మొబైల్ ఫోన్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ వివరాలను వెల్లడించారు.
సెప్టెంబర్ 2న ఆటో డ్రైవర్ షేక్ ఆతిఫ్ (ఏ-1) టోలిచౌకిలో ఓ మైనర్ బాలికను ఆటోలో అపహరించి అత్తాపూర్ వద్ద సనా (ఏ-4), సమ్రీన్ (ఏ-5)లకు అప్పగించాడు. వారు బాలికకు వసతి భోజనం కల్పిస్తామని ఆశచూపి అత్తాపూర్ పిల్లర్ నంబర్ 200 సమీపంలో వ్యభిచార గృహం నడుపుతున్న సబియా బేగం (ఏ-2)కు రూ.30,000కు విక్రయించారు. ఆ డబ్బును ఆతిఫ్, సనా, సమ్రీన్ పంచుకున్నారు. అయితే సబియా బేగం బాలికతో బలవంతంగా వ్యభిచారం చేయించగా, ఆమె భర్త హాజీమియా (ఏ-3), విటులను తీసుకురావడంలో నదీమ్ (ఏ-6), కైఫుద్దీన్ (ఏ-7), అలీ బిన్ అక్రమ్ (ఏ-8) సహకరించారు. అక్టోబర్ 5న బాలిక అక్కడ నుండి తప్పించుకుని ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులకు చెప్పడంతో, బాధితురాలి ఫిర్యాదు మేరకు టోలిచౌకి పోలీసులు పోక్సో, ఐటిపిఏ కేసులు నమోదు చేశారు. గోల్కొండ జోన్ డీసీపీ జె. రాఘవేందర్ రెడ్డి, టోలిచౌకి ఏసీపీ సయ్యద్ ఫియాజ్ ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ ఎల్. రమేష్ నాయక్ బృందం దర్యాప్తు చేపట్టి 24 గంటల్లోనే ఎనిమిది మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 6 మొబైల్ ఫోన్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# ఆశావర్కర్స్ కు కనీసవేతనాలు చెల్లించాలని : ఎమ్మెల్యే చిన రాజప్ప కు వినతి



**(పెద్దాపురం, (ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:**
ఆశ వర్కర్ లకు కనీస వేతనాలు ఇవ్వాలని, అన్నిరకాల సెలవులు ఇవ్వాలని, మట్టిఖర్చులు ఇవ్వాలని, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని, శిక్షణ పొందిన ఎఎన్ఎం, జిఎన్ఎం లకు పర్మినెంట్ పోస్టుల భర్తీసందర్భంగా ప్రాధాన్యత కల్పించాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశాల సంఖ్యను పెంచాలని కోరుతూవిన్నపము పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప కు ఎ. పి ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ ) ఆధ్వర్యంలో లో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆశా వర్కర్స్ వేతనాలు పెంచి 7 సంవత్సరాలు అయ్యిందని గుర్తు చేసారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశావర్కర్స్కు వేతనాలు పెంచాలని కోరారు. 20 సంవత్సరాలుగా ఆరోగ్యశాఖలో పని చేస్తున్న ఆశావర్కర్లకు శెలవులు లేకపోవడంతో అనారోగ్యాల పాలౌతున్నారని, కావున ప్రభుత్వ అన్ని రకాల శెలవులు (వేసవి శెలవులు మినహా) ఆశావర్కర్లుకు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం చెల్లించే 10 వేలలో నెలలో పిహెచ్సి లకు మరియు ఆసుపత్రులకు వెళ్ళడానికి 3,4 వేలు ఖర్చులవుతున్నాయని, సంబంధంలేని పనులు చేయించడం, అధిక జనాభాలో పనిచేయటం వలన ఆశావర్కర్స్తీవ్రపనిఒత్తిడికిగురై అనారోగ్యంపాలౌతున్నారని తెలిపారు. చినరాజప్ప మాట్లాడుతూ ఆశావర్కర్స్ సమస్యలు పరిష్కరించడానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు లోవకుమారి, వరలక్ష్మి, నాగరత్నం, ఎం సత్యవతి, కె రామలక్ష్మి, బి జయలక్ష్మి, సీఐటీయూ నాయకులు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆవిష్కరణలను వాణిజ్య ఉత్పత్తులుగా మార్చేందుకు పరిశ్రమలు ముందుకు రావాలి 2047 లక్ష్యాల సాధనకు ప్రభుత్వ--ప్రైవేటు భాగస్వామ్యం కీలకం: డాక్టర్ జితేంద్ర సింగ్




**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
శాస్త్రీయపరిశోధనలను వాణిజ్యపరంగా ఉపయోగపడే ఉత్పత్తులు, వ్యాపారాలుగా మార్చేందుకు పరిశ్రమలు మరింత చురుకుగా ముందుకు రావాలని కేంద్ర శాస్త్ర, సాంకేతిక, భూ విజ్ఞాన శాఖల సహాయ మంత్రి (స్వతంత్రబాధ్యత)డాక్టర్‌జితేంద్రసింగ్ పిలుపునిచ్చారు. 2047 జాతీయ లక్ష్యాలను సాధించేందుకు, వ్యూహాత్మక రంగాల్లో దేశ స్వతంత్ర సామర్థ్యాన్ని బలోపేతం చేసేందుకు ఆవిష్కరణలను వేగవంతం చేసి, సాంకేతిక సామర్థ్యాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.
న్యూ ఢిల్లీలో శనివారం జరిగిన పీహెచ్‌డీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (పీహెచ్‌డీసీసీఐ) 121వ వార్షిక సమావేశంలో ఆయన ప్రసంగించారు. భారత వృద్ధి, ఆవిష్కరణల ప్రాధాన్యాలపై చర్చించేందుకు పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, ఇతర భాగస్వాములు ఈ సమావేశంలో పాల్గొన్నారు.
ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, స్టార్టప్‌లు కలిసి పనిచేయాలని మంత్రి సూచించారు. శాస్త్రీయ సామర్థ్యాలను స్వదేశీ సాంకేతికతలుగా, వాణిజ్యపరంగా నిలదొక్కుకునే వ్యాపారాలుగా, ప్రపంచస్థాయిలో పోటీపడగల పరిష్కారాలుగా మార్చాలని పేర్కొన్నారు.ఇతర దేశాల్లో అభివృద్ధి చేసిన సాంకేతికతలను వినియోగించుకునే దశను దాటి, ప్రపంచ అవసరాలకు ఉపయోగపడే స్వదేశీ పరిష్కారాలను రూపొందించే దిశగా భారత్ ముందుకు సాగాలన్నారు. విధాన సంస్కరణల అనంతరంఅంతరిక్ష రంగం విస్తరించడం, వ్యూహాత్మక సాంకేతిక రంగాల్లో ప్రైవేటు భాగస్వామ్యం పెరగడం ఇందుకు ఉదాహరణలని చెప్పారు. అనుకూల విధానాలు,పారిశ్రామిక చొరవ శాస్త్రీయ సామర్థ్యాలకు తోడైతే కొత్త అవకాశాలు ఏర్పడతాయన్నారు.
జాతీయ క్వాంటం మిషన్ పురోగతిని ప్రస్తావిస్తూ, ఎనిమిదేళ్లలో 2,000 కిలోమీటర్ల మేర క్వాంటం భద్రతతో కూడిన సమాచార ప్రసార వ్యవస్థను సాధించాలని లక్ష్యంగా పెట్టుకోగా, మూడేళ్లలోనే 1,000 కిలోమీటర్ల మైలురాయిని చేరుకున్నట్లు తెలిపారు.క్వాంటం కమ్యూనికేషన్‌కు వ్యూహాత్మకంగా, భద్రతాపరంగాఎంతోప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతిక రంగాల్లో దేశీయ సామర్థ్యాలను అభివృద్ధి చేయాలన్నారు.
భారత జీవ ఆర్థిక వ్యవస్థ 2014లో సుమారు 10 బిలియన్ అమెరికన్ డాలర్ల స్థాయి నుంచి ప్రస్తుతం దాదాపు 196 బిలియన్ డాలర్లకు పెరిగిందని మంత్రి తెలిపారు. 2030 నాటికి దీనిని 300 బిలియన్ డాలర్లకుతీసుకెళ్లాలనిలక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. బయోటెక్నాలజీ స్టార్టప్‌ల విస్తరణ జీవశాస్త్రాలు, అధునాతన పరిశోధనల్లో ఏర్పడుతున్న అవకాశాలకు నిదర్శనమన్నారు. శాస్త్రీయ ఆవిష్కరణలు కొత్త వ్యాపారాలనుసృష్టించడంతోపాటుదేశీయసామర్థ్యాలను, ఆర్థిక విలువను పెంచగలవని వివరించారు.
పరిశోధనా ప్రాజెక్టుల ప్రారంభ దశ నుంచే పరిశ్రమల భాగస్వామ్యం ఉండాలని జితేంద్ర సింగ్ సూచించారు.దీనివల్లశాస్త్రవేత్తలుమార్కెట్ అవసరాలను అర్థం చేసుకుని, సాంకేతిక అవసరాలను గుర్తించి, వాణిజ్య వినియోగానికి స్పష్టమైన మార్గం ఉన్న పరిష్కారాలనురూపొందించగలరన్నారు.పరిశోధకులను వ్యాపార సంస్థలతో అనుసంధానించడం, పెట్టుబడులకు తోడ్పడటం, భాగస్వామ్యాలను నిర్మించడంలో పీహెచ్‌డీసీసీఐ వంటి పారిశ్రామిక సంఘాలు కీలక పాత్ర పోషించగలవని చెప్పారు. ప్రయోగశాలల్లోని ఆవిష్కరణలను నమూనాలుగా, అనంతరం మార్కెట్‌కు సిద్ధమైన ఉత్పత్తులుగా మార్చేందుకు ఈ సహకారం అవసరమన్నారు.
ప్రభుత్వ పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల (ఆర్‌డీఐ) కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, శాస్త్రీయ పరిశోధన ఫలితాలను వాణిజ్య వినియోగంలోకి వేగంగా తీసుకురావడానికి ప్రైవేటు రంగం పరిశోధన--అభివృద్ధిలో మరింత భాగస్వామ్యం కావాలన్నారు. శాస్త్రీయప్రతిభసుస్థిరవ్యాపారాలకు, అంతర్జాతీయంగా పోటీపడగల ఉత్పత్తులకు దారితీసే వ్యవస్థను నిర్మించాలని పరిశ్రమలను కోరారు.
కృత్రిమ మేధ, డేటా మౌలిక సదుపాయాలు, అధునాతన తయారీ రంగాల్లో భారత లక్ష్యాల సాధనకు స్వదేశీ సాంకేతికతలు, నమ్మకమైన ఇంధన సరఫరా కీలకమని మంత్రి పేర్కొన్నారు. వ్యూహాత్మక, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో దేశీయ సామర్థ్యాలతోపాటు పరిశ్రమలు, శాస్త్రీయ సంస్థల మధ్య బలమైన సహకారం సాంకేతిక స్వావలంబనకు అవసరమన్నారు.కొత్తఆలోచనలు, వేగవంతమైన అమలు, విజయవంతమైన ఆవిష్కరణలను విస్తరించే సామర్థ్యంపైనే భారత్ తదుపరి పురోగతి ఆధారపడి ఉంటుందని జితేంద్ర సింగ్ తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, స్టార్టప్‌ల మధ్య పటిష్ఠ భాగస్వామ్యాలు ఆవిష్కరణల వాణిజ్యీకరణను వేగవంతం చేసి, 2047 లక్ష్యాలకు అవసరమైన సాంకేతిక సామర్థ్యాలను నిర్మించేందుకు దోహదపడతాయని చెప్పారు.

# ఐలు అఖిల భారత అధ్యక్షుడు బికాష్ రంజన్ భట్టాచార్య నివాసంపై దాడికి న్యాయవాదులు నిరసన ..




**(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:**
: ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) అఖిల భారత అధ్యక్షులు, సీనియర్ అడ్వకేట్ బికాష్ రంజన్ భట్టాచార్య కోల్‌కతా లోని నివాసంపై గురువారం తెల్లవారుజామున జరిగిన దాడికి శుక్రవారం ఐలు పిఠాపురం యూనిట్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఐలు జిల్లా ఉపాధ్యక్షులు గుదిమెళ్ళ శ్రీభాస్కరాచార్యులు మాట్లాడుతూ బికాష్ రంజన్ భట్టాచార్య నివాసం పై జరిగిన దిగ్భ్రాంతికరమైన దాడిని ఐలు తీవ్రంగా ఖండిస్తు నట్లు తెలిపారు. దుండగులు భట్టాచార్య గారి నివాసంపై బాటిళ్లు విసిరి, కిటికీ అద్దాలను పగులగొట్టి, సీసీటీవీ కెమెరాను ధ్వంసం చేయడంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డా రని ,ఇది ప్రజాస్వామ్యానికి, అణచివేతకు వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడుతున్న ఒక గొంతును నులిమి వేయడానికి ఉద్దేశించిన పిరికి పందల చర్యగా ఐలు భావిస్తోందన్నారు. ఈ దాడి న్యాయవాదులు తమ వృత్తిని స్వతంత్రంగా నిర్వహించే స్వేచ్ఛపై జరిగిన దాడి గా పేర్కొన్నారు. పిఠాపురం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొంగు నూకరాజు మాట్లాడుతూ సీఈసీ సర్, డీసెంట్ మీద మాట్లాడుతున్న ఐలు జాతీయ అధ్యక్షులు బికాస్ రంజన్ భట్టాచార్య ఇంటి మీద దాడి చేయడం దారుణం అన్నారు. ఇటువంటి దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయం తెలపడం పౌరుల హక్కు అన్నారు. అటువంటి హక్కును కాలరాయాలనుకోవడం మంచిది కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలు పిఠాపురం యూనిట్ అధ్యక్షులు రావుల రమణారావు, గౌరవాధ్యక్షులు పార్థసారథి, కోశాధికారి దాసరి రమేష్ బాబు, న్యాయవాదులు జి . పి.వి .సత్యనారాయణ, బ్రహ్మాజీ, బోనం లక్ష్మి, గుబ్బల విక్టర్ పాల్, వేలంగి వెంకటేష్, ప్రకాశరావు, ఎన్ .కృష్ణవీణ, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల సంరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రాధాన్యం ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**(ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:**
ప్రతి చిన్నారికి విద్యను అందించాలనే లక్ష్యంతో వలస కార్మికులపిల్లలసంరక్షణకుసీజనల్ హాస్టళ్లు ఎంతగానో ఉపయోగపడతాయనిగుంటూరుపశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్ దుర్గా నగర్ లో సీజనల్ హాస్టల్‌ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రారంభించారు. స్థానికంగా నివసిస్తున్న వలస కార్మికులు తమ పిల్లలను ఈ హాస్టల్‌లోచేర్పించి,విద్యనుఅందించాలనిసూచించారు. హాస్టల్‌కు వచ్చే విద్యార్థులకు అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం కూడా అందిస్తారని తెలిపారు.ఈ సందర్భంగాఎమ్మెల్యేగళ్ళామాధవిమాట్లాడుతూ...
వలస కార్మికుల కోసం భారత ప్రభుత్వం సీజనల్ హాస్టళ్లను నిర్వహిస్తోందని, వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఉపాధి కోసం ఆయా ప్రాంతాలకు వలస వెళ్లడం అనేది చాలా కాలంగా కొనసాగుతున్న పరిస్థితి అని పేర్కొన్నారు. ముఖ్యంగా సీజన్‌ను బట్టి పనుల కోసం ఇతర ప్రాంతాలకు వచ్చే కుటుంబాలు, అక్కడే శాశ్వతంగా నివసించే పరిస్థితి లేకపోవడంతో వారి పిల్లల చదువులకు ఆటంకం కలగకుండా సీజనల్ హాస్టళ్లు దోహదపడతాయని వివరించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మిర్చి యార్డు ఉండటంతో ఒడిశా, బీహార్ తదితర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో వలస కార్మికులు పనుల కోసం వస్తుంటారని, ఈ నేపథ్యంలో వారి పిల్లలకు రక్షణ కల్పించడంతో పాటు విద్యాబుద్ధులు నేర్పించేందుకు సీజనల్ హాస్టళ్లు ఎంతో అవసరమన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో సీజనల్ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ, వలస కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.
మన ప్రాంతానికి ఉపాధి కోసం ఎక్కడి నుంచో వచ్చిన వలస కార్మికుల పిల్లలు కూడా మన బాధ్యతేనని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. ప్రతి చిన్నారికి చదువుకునే అవకాశం కల్పించి, వారి భవిష్యత్తుకు బాటలు వేయడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# మానవత్వం చాటుకున్న చిన్నారి పుట్టినరోజు వేడుక – భవిత పాఠశాలకు వాటర్ ట్యాంక్ దానం




**ఏలేశ్వరం (ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:**
పుట్టినరోజు అంటే కేక్ లు, వేడుకలే కాదు. సేవా గుణంకూడాచాటవచ్చునినిరూపించారు కొండెంపూడి వినాయక్ కుటుంబ సభ్యులు.పట్టణంలోని భవిత దివ్యాంగుల పాఠశాలకు తన కుమార్తె చాందిని పుట్టినరోజు సందర్భంగా ఉచితంగా వాటర్ ట్యాంక్ ను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారంపాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో చిన్నారిచేతుల మీదుగా ట్యాంక్ ను అందజేశారు.ఈ సందర్భంగాపాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, దివ్యాంగ చిన్నారులకు తాగునీటి సమస్య తీరిందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శమని కొనియాడారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాణి, పద్మజ, పి.బుజ్జి, సిరి ఫాస్ట్ ఫుడ్ అధినేత కృష్ణ, కె.లోకేష్, ఎండి అల్తాఫ్, సహనూర్, ఎం.రమణ తదితరులు పాల్గొని చిన్నారి చాందినికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రాడ్యుయేట్ఎమ్మెల్సీగాఅవకాశంఇస్తే నిరుద్యోగుల గొంతుకగా నిలుస్తా: జూలూరి మహేష్ గౌడ్



రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ 10

హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నేత జూలూరి మహేష్ గౌడ్ స్పష్టం చేశారు. పట్టభద్రులు, నిరుద్యోగులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను మండలిలో బలంగా వినిపించేందుకు తనకు అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా తాను పనిచేస్తానని మహేష్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకొస్తానని చెప్పారు.

ప్రస్తుతం ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం మరింత సీరియస్‌గా పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉద్యోగాల కోసం యువత ఏళ్ల తరబడి ఎదురుచూస్తుంటే, ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలోనే వారికి ఉపాధి అవకాశాల పేరుతో దరఖాస్తులు చేసుకోవాలని సూచించడం పట్ల ఆయన విమర్శలు చేశారు. ఇప్పటివరకు గుర్తుకురాని నిరుద్యోగులు రేవంత్ ప్రభుత్వానికి ఇప్పుడే ఎందుకు గుర్తుకొచ్చారు? ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలోనే ఉపాధి అవకాశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని చెప్పడం వెనుక ఉద్దేశం ఏమిటి? అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు.

# తేజ్‌పూర్‌లో ముగిసిన రక్షణ విలేకరుల శిక్షణ కోర్సు



న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :

24 మంది జర్నలిస్టులు పాల్గొన్న మూడు వారాల రక్షణ విలేకరుల శిక్షణ కోర్సు తేజ్‌పూర్‌లో ముగిసింది. నౌకాదళం, వాయుసేన, సైన్యానికి సంబంధించిన శిక్షణ దశలను పూర్తి చేసిన అనంతరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు.

త్రివిధ దళాల పాత్రలు, సామర్థ్యాలు, విధులు నిర్వహించే పరిస్థితులపై జర్నలిస్టులకు అవగాహన కల్పించారు. వివరణాత్మక సమావేశాలు, క్షేత్రస్థాయి సందర్శనలు, సైనిక సిబ్బందితో ముఖాముఖి చర్చల ద్వారా సాయుధ దళాల పనితీరు, రక్షణ రంగ వార్తల సేకరణలో పాటించాల్సిన బాధ్యతలను వివరించారు. ఈ కార్యక్రమం సాయుధ దళాలు, మీడియా మధ్య పరస్పర అవగాహనను మరింత బలోపేతం చేసింది. సైనిక కార్యకలాపాలకు సంబంధించిన సున్నితమైన అంశాలు, జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుంటూ ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే ఉమ్మడి నిబద్ధతను చాటింది. గజరాజ్ కార్ప్స్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ శుక్లా ముగింపు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. రక్షణ మంత్రిత్వ శాఖ అదనపు డైరెక్టర్ జనరల్ (మీడియా అండ్ కమ్యూనికేషన్) విజయ్ కుమార్‌తోపాటు ప్రజాసంబంధాల డైరెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

# కోల్‌కతాలో అధునాతన గస్తీ నౌక 'శ్రేయస్' జలప్రవేశం
## స్వదేశీ నౌకా నిర్మాణంలో మరో కీలక మైలురాయి

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :

తదుపరి తరం సముద్ర గస్తీ నౌక 'శ్రేయస్' (యార్డ్ 3040) శనివారం కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్‌ఎస్‌ఈ)లో జలప్రవేశం చేసింది. నౌకాదళ ఉపాధిపతి వైస్ అడ్మిరల్ అజయ్ కొచ్చర్ సమక్షంలో రేమన్ కొచ్చర్ ఈ నౌకను జలప్రవేశం చేయించారు. భారత నౌకాదళ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో నౌకాదళం, రక్షణ మంత్రిత్వ శాఖ, జీఆర్‌ఎస్‌ఈ ఉన్నతాధికారులు, పరిశ్రమల భాగస్వాములు పాల్గొన్నారు. తదుపరి తరం సముద్ర గస్తీ నౌకల (ఎన్‌జీఓపీవీ) నిర్మాణం గోవాలోని గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ (జీఎస్‌ఎల్), కోల్‌కతాలోని జీఆర్‌ఎస్‌ఈలో ఏకకాలంలో కొనసాగుతోంది. స్వదేశీయంగా రూపకల్పన చేసి నిర్మిస్తున్న ఈ నౌకలు ప్రస్తుతం ఉన్న సముద్ర గస్తీ నౌకలకు అదనపు బలాన్ని అందించనున్నాయి. సముద్ర నిఘా, గాలింపు--రక్షణ చర్యలు, సముద్రంలోని ఆస్తులు, స్థావరాల పరిరక్షణ, మానవతా సహాయం, విపత్తు సహాయక చర్యలు, సముద్రపు దొంగల నిరోధం వంటి విభిన్న విధులను ఈ నౌకలు



నిర్వహించనున్నాయి. భారతదేశ సమృద్ధమైన వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఈ నౌకలకు పేర్లు నిర్ణయిస్తున్నారు. సంస్కృతంలో 'శ్రేష్ఠమైనది' లేదా 'అత్యుత్తమమైనది' అనే అర్థాన్నిచ్చే 'శ్రేయస్' పేరును ఈ నౌకకు పెట్టారు.

'శ్రేయస్' జలప్రవేశం స్వదేశీ నౌకా నిర్మాణంలో భారత నౌకాదళం సాధించిన మరో కీలక మైలురాయిగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వ 'ఆత్మనిర్భర్ భారత్', 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యాలకు అనుగుణంగా ఈ నౌక నిర్మాణం చేపట్టారు.

# దేవ్‌ఘర్‌లో సైన్య సంపర్క్ మేళాను సందర్శించిన ఉపరాష్ట్రపతి
## మాజీ సైనికులు, వీర నారీల సంక్షేమానికి దేశం అండగా నిలవాలి: సి.పి. రాధాకృష్ణన్




న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :

భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ శనివారం ఝార్ఖండ్‌లోని దేవ్‌ఘర్‌లో నిర్వహించిన 'సైన్య సంపర్క్ మేళా--సదైవ్ ఆప్‌కే సాథ్' కార్యక్రమాన్ని సందర్శించారు.

సంతాల్ పరగణా ప్రాంతంలోని మాజీ సైనికులు, వీర నారీలు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు సంక్షేమ సేవలు, సమస్యల పరిష్కార సదుపాయాలు అందించేందుకు భారత సైన్యం, దేవ్‌ఘర్ జిల్లా యంత్రాంగం సంయుక్తంగా ఈ మేళాను నిర్వహించాయి. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ, సైనికులు ఎల్లప్పుడూ దేశానికి అండగా నిలిచారని, దేశం కూడా వారికి, వారి కుటుంబాలకు నిరంతరం అండగా ఉండాలని పేర్కొన్నారు. మాజీ సైనికులు, వీర నారీల సంక్షేమానికి జాతీయ స్థాయిలో నిబద్ధత కొనసాగాలని పిలుపునిచ్చారు. సైనిక సేవ, త్యాగాల విషయంలో ఝార్ఖండ్‌కు గర్వించదగిన సంప్రదాయం ఉందని రాధాకృష్ణన్ కొనియాడారు.

# క్రీడల ప్రోత్సాహానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం
## ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**-కొరియా తరహాలో క్రీడాకారులను తీర్చిదిద్దే దిశగా అడుగులు**
**-ఐజీపీఎల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:

తెలంగాణలో క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రీడా మౌలిక సదుపాయాల కల్పనతోపాటు, యువ క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, ప్రోత్సాహకాలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి స్పోర్ట్స్ స్టేడియాన్ని నిర్మించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని గుర్తుచేశారు. హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్, ఎన్‌డీటీవీ, ఏఎం గ్రీన్, ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ (ఐజీపీఎల్) సంయుక్త ఆధ్వర్యంలో గోల్కొండ కోట సమీపంలోని గోల్ఫ్ కోర్స్‌లో నిర్వహించిన ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆర్ అండ్ బి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో క్రీడా రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీని తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించారని తెలిపారు. మెస్సీ ఫుట్‌బాల్ ఆడటంతో పాటు, హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణానికి సంబంధించిన ప్రకటన కూడా వెలువడిందని పేర్కొన్నారు. క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రాన్ని క్రీడా రంగంలో కీలక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

?ఇటీవల ముఖ్యమంత్రి రాష్ట్రంలో క్రీడలు, ఇతర



సంబంధిత కార్యకలాపాల పురోగతిపై సమీక్ష నిర్వహించారని చెప్పారు. దక్షిణ కొరియా వంటి దేశాల్లోని విశ్వవిద్యాలయాలు క్రీడల్లో వందలాది పతకాలు సాధిస్తున్న తీరును పరిశీలించాలని ఈ సందర్భంగా సూచించారని తెలిపారు.

ఒకే విశ్వవిద్యాలయం వంద పతకాలు సాధించడం వెనుక ఉన్న శిక్షణా విధానాలు, క్రీడాకారులకు కల్పిస్తున్నసౌకర్యాలు, ప్రోత్సాహకాలను అధ్యయనం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి స్వయంగా దక్షిణ కొరియాలోని సంబంధిత విశ్వవిద్యాలయాన్ని సందర్శించి,వైస్‌ఛాన్సలర్‌తోపాటుక్రీడాఅధికారుల తో చర్చలు జరిపారని వెల్లడించారు. తెలంగాణ విద్యార్థులకు క్రీడా శిక్షణ అందించేందుకు ఆ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకోవాలని కోరినట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయి శిక్షణా విధానాలను అధ్యయనం చేసి, వాటిని రాష్ట్రంలో అమలు చేయాలన్న ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. గోల్ఫ్ క్రీడ దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతోందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ గోల్ఫ్ కోర్స్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని, గోల్కొండ కోట వంటి చారిత్రక ప్రాంతానికి సమీపంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ నగరానికి మరింత ప్రాచుర్యం తీసుకువస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కొనసాగుతున్న గోల్ఫ్ కోర్స్‌ను క్రీడలు, పర్యాటక రంగాల అభివృద్ధికి ఉపయోగపడేముఖ్యమైనప్రాజెక్టుగా అభివర్ణించారు. క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధితోపాటు పర్యాటక రంగానికి కూడా ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. హైదరాబాద్ గోల్ఫ్ కోర్స్‌తోపాటు రాష్ట్రంలోని ఇతర క్రీడా వేదికలకు అవసరమైన సహకారాన్ని భవిష్యత్తులోనూ అందిస్తామని భరోసా ఇచ్చారు.

**విజేతలకు అభినందనలు**

ఐజీపీఎల్ టోర్నమెంట్‌లో పతకాలు, విజయాలు సాధించిన క్రీడాకారులను భట్టి విక్రమార్క ప్రత్యేకంగా అభినందించారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో వారు మరిన్ని విజయాలు సాధించి, తమ ప్రతిభతో దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఎన్‌డీటీవీ ప్రతినిధులు, తన మిత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఫహీమ్ **ఖురేషి, భాస్కర్ రెడి**,
ప్రత్యేకంగా ఆహ్వానించారని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు రావడానికి ఐదు నుంచి ఐదున్నర గంటల సమయం పడుతుందని, అయినప్పటికీ ఈ కార్యక్రమ ప్రాధాన్యాన్ని గుర్తించి తన ఇతర కార్యక్రమాలను రద్దు చేసుకుని వచ్చానని చెప్పారు. క్రీడాకారులను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలకు ట్రోఫీలను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందజేశారు

# భవిష్యత్ లో తీవ్రమైన సంక్షోభం ఎదుర్కోవాల్సిన ప్రమాదం
## ప్రజలకు అవగాహన కల్పించాలి

**ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు పకడ్బందీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలి- సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:

ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో భవిష్యత్ లో తీవ్రమైనసంక్షోభంఎదుర్కోవాల్సిన ప్రమాదం పొంచి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

ఇప్పటి నుంచి వచ్చే జూన్ వరకు తాగు నీరు, సాగు నీరు, వ్యవసాయం, విద్యుత్ సమస్యల విషయంలో సరైన యాక్షన్ ప్లాన్ రూపొందించాల్సిందని అధికారులకు సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో రాబోయే సంక్షోభాన్ని ముందుగా గుర్తించకపోతే భవిష్యత్ లో తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని సీఎం హెచ్చరించారు. ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి అవసరమైన అన్ని రకాల ముందస్తు చర్యలకు ప్రణాళికలు సిద్ధం చేయండి అధికారులను ఆదేశించారు. విద్యుత్ సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం పొంచి ఉందని, విద్యుత్ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందన్నారు. కానీ .. మార్కెట్ లో విద్యుత్ అందుబాటులో లేదన్నారు. అందుకే అందుబాటులో ఉన్న విద్యుత్ ను



పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యుత్ ఆధారిత పనులను సాధ్యమైనంత వరకు తాత్కాలికంగా వాయిదా వేసుకునేందుకుఅవసరమైన చర్యలు తీసుకోవాలని, కోవిడ్సంక్షోభంలా..ఎల్‌నినోసంక్షోభాన్నిఎదుర్కొనేం దుకు పకడ్బందీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతీ కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలని, ఎల్‌నినో ప్రభావంపై సినిమా, మీడియా, కళాజాతలతో పాటు వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజలకు అవగాహన కల్పించాలని.

భవిష్యత్ లో నీటి సమస్య తీవ్రతరం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. చుక్క నీరు కూడా వృధా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు.

# యువ సంగం ద్వారా అస్సాం సాంస్కృతిక వారసత్వాన్ని తెలుసుకున్న తెలంగాణ బృందం
## అస్సాం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యతో యువ ప్రతినిధుల ముఖాముఖి



న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :

'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమంలో భాగంగా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఉన్నత విద్యా విభాగం నిర్వహిస్తున్న యువ సంగం ఏడో విడతలో తెలంగాణ యువ ప్రతినిధుల బృందం అస్సాం సమృద్ధమైనసాంస్కృతికవారసత్వం,సంప్రదాయాను తెలుసుకుంది. భారత యువత మధ్య సాంస్కృతిక, భావోద్వేగ బంధాలను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం. జంటలుగా అనుసంధానించిన 20 రాష్ట్రాలు, ఉన్నత విద్యాసంస్థల ద్వారా నిర్వహించే పరస్పర సందర్శనల్లో యువత వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వారసత్వం, సంప్రదాయాలు, విద్యారంగ పరిస్థితులు, అభివృద్ధి విజయాలను తెలుసుకుంటారు.

కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం నేతృత్వంలోని తెలంగాణ బృందం అక్టోబర్ 4న గువాహటికి చేరుకుంది. బృందానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) గువాహటి ఘన స్వాగతం పలికింది. అక్టోబర్ 5న యువ ప్రతినిధులు యోగా సాధనతో తమ రోజును ప్రారంభించారు. ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, సానుకూల దృక్పథాన్ని పెంపొందించే ఈ కార్యక్రమం ద్వారా భారతీయ సంప్రదాయ విజ్ఞానం, సాంస్కృతిక వారసత్వంలోని ముఖ్యమైన అంశాన్ని అనుభవించే అవకాశం లభించింది. అదే రోజు బృందం అస్సాం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యతో ముఖాముఖి చర్చలో పాల్గొంది. అస్సాం వారసత్వం, సంప్రదాయాలు, సాంస్కృతిక ప్రాధాన్యంపై యువ ప్రతినిధులు అవగాహన పొందారు. దేశవ్యాప్తంగా యువత మధ్య సంబంధాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఈ సమావేశం చాటింది.

భారతదేశ వైవిధ్యాన్ని అనుభవించడం, సొంత రాష్ట్రానికి వెలుపల ఉన్న సమాజాలతో మమేకం కావడం, దేశ ఉమ్మడి సాంస్కృతిక వారసత్వంపై అవగాహన పెంపొందించుకోవడం వంటి యువ సంగం లక్ష్యాలకు తెలంగాణ--అస్సాం పరస్పర సందర్శన దోహదపడింది. ఇలాంటికార్యక్రమాలు యువతకుకొత్తవిషయాలను తెలుసుకునేందు కు,పరస్పరసంబంధాలనుఏర్పరచుకునేందుకు, చిరస్మరణీయ అనుభవాలను పొందేందుకు అవకాశాలు కల్పిస్తున్నాయి. 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తూ భిన్నత్వంలో ఏకత్వాన్ని బలోపేతం చేస్తున్నాయి.

## నవ్వించిన నైవేద్యం

**అనంతపురం, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:**
సినీ రచయిత యం.వి.ఎస్. హరనాథ రావు, వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తూ.. జయా ఆర్ట్స్ హైదరాబాద్, లలిత కళా పరిషత్ అనంతపురం సంయుక్త నిర్వహణలో నైవేద్యం నాటికను ప్రదర్శించారు. ఆకలితో ఉన్న పేదవాడికి పిడికెడు మెతుకులు కూడా పెట్టించలేని మానవత్వం, దానిని ఆపలేని దైవత్వం మధ్య నడిచే కథాంశంతో ప్రేక్షకులను అలరించింది. అందరినీ కడుపుబ్బా నవ్వించి, అనంతరం ఆలోచింప జేసింది. ఇప్పటివరకు 45 నాటికలకు దర్శకత్వం వహించిన శ్రీజ 46 వ నాటికగా తనకు తనకు ఎంతో ఇష్టమైన ఈ నాటికకు దర్శకత్వం వహించడం సంతోషంగా ఉండడమే కాదు, హరనాథ రావు కి నివాళి అర్పించడమే అన్నారు.లలిత కళా పరిషత్ సెక్రటరీ గాజుల పద్మజ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, నాటిక ప్రదర్శనను విజయవంతం చేశారు. సినీనటులు, రంగస్థల దర్శకులు వెంకట్ గోవాడ ఈ కార్యక్రమానికి అతిథిగా



హాజరయ్యారు. అనంతరం దర్శకురాలు శ్రీజ సాదినేనిని ఘనంగా సత్కరించారు.

## రవీంద్రభారతిలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

## హాజరైన మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్

**బతుకమ్మ పాటలతో మార్మోగిన ప్రాంగణం**
**రంగురంగుల పూలు పేర్చి.. మహిళల ఆటపాటలు**









**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు రవీంద్రభారతిలో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు వందలాది మంది మహిళలు తరలివచ్చారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడిపాడారు. బతుకమ్మ పాటలతో రవీంద్రభారతి ప్రాంగణం మార్మోగింది. ప్రారంభ వేడుకలకు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రులు ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి ప్రసాదించిన పూలను దేవతగా కొలిచే అపురూపమైన పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ఐక్యతా భావానికి ఈ పండుగ నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మంత్రులు ఆకాంక్షించారు. తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడంతోపాటు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ వాణిప్రసాద్, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్‌తోపాటు పలువురు కార్పొరేషన్ చైర్ పర్సన్లు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక.. ఆడబిడ్డల ఆత్మీయ వేడుక.. బతుకమ్మ పండుగ!



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ , అక్టోబర్ 10:**
తెలంగాణ ఆడబిడ్డల అతిపెద్ద పండుగ, సింగిడి రంగుల పూల సంబరం బతుకమ్మ పండుగ ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమవుతున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటుతూ, ప్రకృతి అందాలను పూలలో కొలువుదీర్చే ఈ పూల పండుగ ప్రతి ఇంటా ఆనందాలను, ప్రతి గుండెలో సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. గౌరమ్మ తల్లి ఆశీస్సులతో ఆడబిడ్డలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ముఖ్యమంత్రి మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## సంగీత ప్రపంచం లో సాలూరి రాజేశ్వరరావు చరిత్ర సృష్టించారు -జస్టిస్ భవానీ ప్రసాద్

**ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 10:**
సామాన్యుడునుంచి పండితుడు వరకు మైమరపించే సంగీత మిళితమైన పాటలు అందించిన సాలూరి రాజేశ్వరరావు సంగీత ప్రపంచం లో చరిత్ర సృష్టించారానీ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ భవానీ ప్రసాద్ అన్నారు ప్రముఖ సాంస్కృతిక సంస్థ రస మయి నిర్వహణలో శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక సాలూరి రాజేశ్వరరావు 104 వ జయంతి సందర్భం గా ప్రముఖ గాయకుడు ప్రవీణ్ కుమార్ కొప్పోలు కు సాలూరి ప్రతిభా పురస్కార ప్రదానం సభ జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ భవానీ ప్రసాద్ పురస్కారం ప్రవీణ్ కు బహుకరించి మాట్లాడారు ప్రవీణ్ గళం లో అసాధారణ గళం లో పద్యాలు పాటలు అల ఓక గా పాడే శక్తి ఉందని అభినందించారు నేడు సినీ పాటలు చప్పుడు లు నృత్యం సర్కస్ ఫీట్లు లా ఉంటాయి అని విమర్శించారూ ప్రస్తుత ప్రభుత్వాలు మన శాస్త్రీయ



కళలు పరిరక్షణకు ప్రణాళిక రూప కల్పన చేయాలి అని కోరారు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ పాటలో తాను లీనమై శ్రోతలను లీనం చేయగల శక్తి ప్రవీణ్ కుమార్ కి వుందని కొని యాడారు స్వాగతం పలికిన డాక్టర్ రాము మాట్లాడుతూ సాలూరి రాజేశ్వరరావు కి తను పుత్ర సమానుడు నీ అని ఆయన సంగీత దర్శకత్వం లో వంద గీతాలు రాశాను అని తెలిపారు తొలుత ఆశా లత వ్యాఖ్యానం లో రమణా రెడ్డి రేవతి రమణ. లు సాలూరి రాజేశ్వరరావు స్వర రచన చేసిన సినిమా పాటలు మధురం గా ఆలపించారు

## ఢిల్లీలో అంతర్జాతీయ నృత్య మహోత్సవం.. సంప్రదాయ కళలకు కొత్త ఊపు

**దేశవిదేశాల కళాకారుల ప్రదర్శనలు.. చారిత్రక పురానా ఖిలా వేదికగా కళా వైభవం**

**న్యూఢిల్లీ, అక్టోబర్:అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
చారిత్రక పురానా ఖిలా వేదికగా నిర్వహించిన మూడు రోజుల 'ఇంద్రప్రస్థ నృత్య మహోత్సవం'లో భారతదేశంతో పాటు విదేశాలకు చెందిన కళాకారులు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. విభిన్న నృత్య సంప్రదాయాలు, కళాత్మక అభినయాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

భారతీయ శాస్త్రీయ నృత్యాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు వివిధ దేశాల కళా సంప్రదాయాలమధ్యపరస్పర అవగాహన పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయి. చారిత్రక



కట్టడాల నేపథ్యంతో సాగిన ప్రదర్శనలు కళాభిమానులకు ప్రత్యేక అనుభూతిని అందించాయి.

## మైసూరు దసరా ఉత్సవాలకు శ్రీకారం.. భారతీయ సంస్కృతికి రాజసం

**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
కర్ణాటక రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే మైసూరు దసరా ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 11 నుంచి 21వ తేదీ వరకు జరిగే ఈ వేడుకలు ఆధ్యాత్మికత, రాజసంప్రదాయాలు, జానపద కళల సమ్మేళనంగా నిలవనున్నాయి. చాముండేశ్వరి అమ్మవారి ఆరాధనతో ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల్లో రాజప్రాసాదం వెలుగులు, సంగీత కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, సంప్రదాయ ఊరేగింపులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

మైసూరు దసరాకు వందల ఏళ్ల చారిత్రక నేపథ్యం ఉంది. విజయనగర సామ్రాజ్య కాలం నుంచి కొనసాగిన ఉత్సవ సంప్రదాయాలకు మైసూరు రాజవంశం మరింత గుర్తింపు తీసుకొచ్చింది. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగను నిర్వహిస్తారు.

ఈ వేడుకల్లో భాగంగా సంప్రదాయ కళాకారులు



తమ నృత్యాలు, సంగీత ప్రదర్శనల ద్వారా భారతీయ కళా సంపదను ఆవిష్కరిస్తారు. విజయదశమి రోజైన అక్టోబర్ 21న జరిగే జంబూ సవారీప్రధానఆకర్షణగానిలవనుంది. అలంకరించిన ఏనుగుల ఊరేగింపు, దేవతా విగ్రహంతో జరిగే సంప్రదాయ కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి.దసరా ఉత్సవాలు కేవలం మతపరమైన వేడుకలే కాకుండా స్థానిక పర్యాటక రంగానికి, కళాకారుల ఉపాధికి, సంప్రదాయాల





పరిరక్షణకు దోహదపడుతున్నాయి.

## నవరాత్రి వేడుకల్లో సంప్రదాయ నృత్యాల సందడి



**అక్టోబర్:అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
**భారతదేశం। జానపద కళలు**
శారదీయ నవరాత్రులు అక్టోబర్ 11 నుంచి ప్రారంభం కావడంతో దేశవ్యాప్తంగా ఆలయాలు, సాంస్కృతిక వేదికలు పండుగ వాతావరణాన్ని సంతరించుకుంటున్నాయి. గుజరాత్‌లో గర్బా, దాండియా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. సంప్రదాయ దుస్తులు, భక్తి గీతాలు, సామూహిక నృత్యాల ద్వారా యువత భారతీయ వారసత్వంతో అనుబంధాన్ని పెంచుకుంటోందిసంప్రదాయ ప్రదర్శనలు, ఉత్సవాల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. తరతరాలుగా కొనసాగుతున్న ఈ వేడుకలు పర్యాటక రంగానికి ఊతమివ్వడంతో పాటు స్థానిక కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే వేదికగా నిలుస్తాయి









## దుర్గాపూజ పందిళ్లలో బెంగాల్ సంస్కృతి వైభవం.. కళాత్మక అలంకరణలతో ప్రత్యేక ఆకర్షణ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
దుర్గాపూజ సందర్భంగా ఢిల్లీ, జాతీయ రాజధాని ప్రాంతంలోని పలు పందిళ్లు బెంగాల్ సంస్కృతి, సంప్రదాయ కళలు, చారిత్రక వారసత్వాన్ని ప్రతిబింబించేలా రూపుదిద్దుకుంటున్నాయి. ఈ ఏడాది పందిళ్లలో చారిత్రక కట్టడాలు, జామ్‌దానీ వస్త్ర సంప్రదాయం, గ్రామీణ బెంగాల్ జీవనశైలి, ప్రముఖసినీ కళాకారుల జ్ఞాపకాలకు సంబంధించిన అంశాలను ప్రతిబింబించే అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. దుర్గాపూజ పందిళ్ల నిర్మాణం వెనుక కళాకారుల నెలల తరబడి శ్రమ ఉంటుంది. వెదురు నిర్మాణాలు, మట్టి విగ్రహాల తయారీ, వస్త్రాల అలంకరణ, రంగుల అమరిక, విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి పనుల్లో అనేక



మంది పాల్గొంటారు. సంప్రదాయ నైపుణ్యాలను ఆధునిక రూపకల్పనతో మేళవించడం ఈ వేడుకల ప్రత్యేకత.దేవీ విగ్రహాల తయారీ నుంచి పందిళ్ల తుది అలంకరణ వరకు స్థానిక కళాకారులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తారు. పర్యావరణహిత పదార్థాల వినియోగం, స్థానిక కళారూపాలకు



ప్రాధాన్యం ఇవ్వడం కూడా పలు కమిటీల కార్యక్రమాల్లో భాగమవుతోంది.దుర్గాపూజ వేడుకలు సామూహిక ఐక్యతను పెంపొందించడంతో పాటు సంప్రదాయ కళాకారులకు ఉపాధి కల్పించే సాంస్కృతిక వేదికగా నిలుస్తున్నాయి.


Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136